## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:16 | శుక్రవారం అక్టోబర్ 02, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్

# దసరా గిఫ్ట్..

- కేబినెట్ ఆమోదముద్ర
- ఉద్యోగుల డీఏ నిరీక్షణకు తెర
- 235 మండలాల్లో కరువు: అధికారులు
- కరువుపై కేబినెట్ సబ్‌కమిటీ
- కేంద్ర సాయం కోరాలని ప్రభుత్వ నిర్ణయం



ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు డీఏలు చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోదముద్ర వేశారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుంచో డీఏల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది.
రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించింది. రెండు డీఏలు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎల్‌నినో పరిస్థితులపై తెలంగాణ కేబినెట్‌లో చర్చ జరిగింది. 235మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ఈ అంశంపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే కరువు పరిస్థితులపై త్వరలోనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులు, ఉపశమన చర్యలపై సలహాలు, సూచనలు స్వీకరించాలని కేబినెట్ నిర్ణయించింది. తెలంగాణలో కరువు మండలాల ప్రకటనతో పాటు, సాయం అందించాలంటూ కేంద్రాన్ని కోరాలని కూడా కేబినెట్ నిర్ణయానికి వచ్చింది. కేంద్రమంత్రులను కలిసి తెలంగాణలోని కరువు పరిస్థితిని వివరించాలని మంత్రులకు సీఎం రేవంత్ సూచించారు.
అటు హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో భారీ పునర్వ్యవస్థీకరణ జరిగింది. జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.

మిగతాద్ది 2 లో



## నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి..
# వృద్ధుడికి జీవిత ఖైదు

హైదరాబాద్:
నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి కేసులో వృద్ధుడికి జీవితఖైదు విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చింది. గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న జి.నారాయణ(76) అదే ప్రాంతంలోని చిన్నారి(4)పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో 28 జూన్ 2025న గోల్కొండ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదుతో పాటు రూ.25వేలు జరిమానా విధిస్తూ నాంపల్లి కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.2లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

# ఫారం-6 మార్పులపై రాహుల్ ప్రశ్నలు

- ఎవరి ఆదేశాలతో మార్పులు?
- TCS పై ఒత్తిడి తెచ్చారా?
- టీసీఎస్‌లో ఆమోదించింది ఎవరు?
- ఈసీ తీరుపై కాంగ్రెస్ నిరసనలు
- అదనపు డిక్లరేషన్‌పై వివాదం


2 లో

## అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం: సీఎం చంద్రబాబు



అమరావతి: అరకు కాఫీ తోనే తనకు రోజు మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గొప్ప వారసత్వానికి అరకు కాఫీ ప్రతీకగా నిలుస్తోందన్నారు. అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా అరకు కాఫీ ప్రయాణాన్ని పరిచయం చేశారు. రాష్ట్రంలోని కొండ ప్రాంతాల నుంచి ప్రపంచవ్యాప్తంగా కాఫీ కప్పుల్లోకి చేరుతోందని తెలిపారు. అరకు ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి కాఫీ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పెట్టుబడులు పెడుతోందన్నారు. స్థానిక కాఫీ రైతులకు మరింత సాధికారత కల్పించడంతో పాటు.. ప్రపంచ కాఫీ పటంలో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత స్థానం కల్పించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదు: పవన్ కల్యాణ్


2లో

అమరావతి: నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఈఏఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రతినిధులు డిప్యూటీ సీఎంను కలిశారు.







2 లో

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు చర్యలు: మంత్రి లోకేశ్

అమరావతి: నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలన్నారు.

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు: సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్:



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని, 54 లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని వెల్లడించారు. “ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మందికి నోటీసులు ఇచ్చాం. నోటీసులు అందుకున్న వారిలో 20శాతం మంది సమాధానాలు ఇచ్చారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకే బీఎల్‌వోలు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకుంటారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన పనిలేదు.. ఒక్కరే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుంది. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు” అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.


2లో..

## బీఆర్ఎస్‌తో
# పొత్తు ఉండదు

- పొత్తుకు బీజేపీ సిద్ధంగా లేదు
- ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుస్తుందని ధీమా
- కేసీఆర్ కుటుంబం ఐక్యంగా ఉంటే చాలు
- కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని విమర్శ
- రేవంత్ వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ఖండించారు

న్యూఢిల్లీ:
తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుపై బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ ఎటువంటి పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు.

# ఎల్‌నినో ప్రభావం..

### ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే: వాతావరణశాఖ

హైదరాబాద్:
శీతాకాలం ఔట్ లుక్‌ను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. వర్షాకాలం ముగిసి నేటి నుంచి శీతాకాలం ప్రారంభమైనట్లు తెలిపింది.



2లో..

# ఫారం-6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయో చెప్పండి: రాహుల్

మొదటిపేజీ తరువాయి

ఓటరు నమోదుకు ఉపయోగించే ఆన్‌లైన్ ఫారం-6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయో బయటపెట్టాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. "టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో ఈ మార్పులు చేయించింది ఎవరు? టీసీఎస్‌లో దీనికి ఆమోదం తెలిపింది ఎవరు? ఆ సంస్థపై ఏమైనా ఒత్తిడి తెచ్చారా?" అని ఆయన ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నూతన నిబంధనలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరం తెలిపినట్లు వార్తలు రావడంతో దీనిపై వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. దీంతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ఈసీ పనితీరును ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ వరుసగా పోస్టులు చేస్తున్నారు.

**మేధావులు, విద్యావేత్తలపై మోదీ అక్కసు: రాహుల్**

సర్ ప్రక్రియలో భాగంగా.. కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునే ఓటర్లు తండ్రి, తాతల పేర్లను వెల్లడించాలని పేర్కొంటూ ఎన్నికల సంఘం ఫారం-6కు అదనంగా డిక్లరేషన్‌ను జోడించడంతో వివాదం తలెత్తింది. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ వివరాలు నమోదు చేయకపోతే దరఖాస్తు ముందుకు సాగట్లేదని చాలా మంది ఫిర్యాదులు చేశారు. దీని వల్ల తాము ఓటుకు దూరమయ్యే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, సర్ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాల్లో ఈ అదనపు డిక్లరేషన్ నిబంధనను సెప్టెంబరు 30 నుంచి ఈసీ (జుశ్రీవష్ఱశీఅ జశీఎఎఱంంఱశీఅ) తొలగించింది. అయితే ప్రస్తుతం సర్ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం అది యథావిధిగా ఉండటం గమనార్హం.

# బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చినా తాము సిద్ధంగా లేమని చెప్పారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

"తెలంగాణలో బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అంటున్నారు? బీఆర్ఎస్‌తో పొత్తు ఎవరు కోరుకోవడం లేదు. మొదట కేటీఆర్ ఆయన చెల్లెలు కవితతో కలిసి ఉండాలి. కేసీఆర్ కుటుంబమంతా ఐక్యంగా ఉంటే చాలు. మేము వాళ్లతో కలవాల్సిన అవసరం లేదు. ఖైరతాబాద్‌లో లాస్ట్ టైం పొరపాటున ఓడిపోయాం. ఈసారి వందకు వంద శాతం సీటు నిలబెట్టుకుంటాం. బీజేపీని గెలిపించాలని ఖైరతాబాద్ ప్రజలు ఇప్పటికే మెంటల్‌గా ప్రిపేరైపోయారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రజల తీర్పును కాలరాసింద"ని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**రేవంత్.. సోనియా బానిస**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. సోనియా గాంధీ కుటుంబానికి బానిసగా ఉంటానని చెప్పడాన్ని ఆక్షేపించారు. 'రేవంత్.. ఢిల్లీలో సోనియా కుటుంబానికి బానిస. హైదరాబాద్‌లో మజ్లిస్ కుటుంబానికి బానిస' అని వ్యాఖ్యానించారు. మహిళల రిజర్వేషన్లు, పార్లమెంట్ సీట్ల పెంపు విషయంలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. సీట్ల పెంపు విషయంలో అబద్ధాలతో విషం చిమ్ముతూ, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

**రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా**

రేవంత్‌రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సనాతన ధర్మం, రాజ్యాంగబద్ధ సంస్థలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. మతం, దేవుడి పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రోజుకో కొత్త అంశాన్ని తెర మీదకు తెచ్చి నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటి నుంచో ఉందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ దసరా గిఫ్ట్..

మొదటిపేజీ తరువాయి

మొత్తం 76 ప్రాంతాలకు సంబంధించి పోలీస్ పరిధులను పునర్విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొన్ని పోలీస్‌స్టేషన్ల పరిధులను ఇతర జోన్లు, డివిజన్లకు బదిలీ చేశారు. మార్కెట్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోకి మార్చారు. మహేశ్వరం, శంషాబాద్, సైబరాబాద్ పరిధుల్లోనూ పోలీస్‌స్టేషన్ల పరిధులను పునర్విభజించారు. శంషాబాద్ డివిజన్‌లోనూ కీలక మార్పులు చేశారు. ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పేరును శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌గా మార్చారు. ఆర్‌జీఐఏ, శంషాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధులను కూడా పునర్వ్యవస్థీకరించారు. రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట్ ప్రాంతాల్లో పోలీస్ పరిధులను మార్చారు.

మరోవైపు.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్‌నగర్ ప్రాంతాల్లోనూ పరిధుల పునర్విభజన జరిగింది. ప్రాంతాల వారీగా పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ మార్పులు చేసినట్టు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. కేవలం లా అండ్ ఆర్డర్ పరిధులకే పరిమితం కాకుండా.. ట్రాఫిక్ పోలీస్ పరిధిలోనూ పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. జోన్లు, డివిజన్లలో మార్పులు చేశారు. వుమెన్ సేఫ్టీ వింగ్‌కు కొత్తగా జోన్లను కేటాయించారు. జోనల్ సైబర్ సెల్ పరిధులను కూడా పునర్వ్యవస్థీకరించారు. మొత్తంగా.. హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో 76 ప్రాంతాలకు సంబంధించి మార్పులు జరిగాయి. వివిధ పోలీస్‌స్టేషన్లు, జోన్లు, డివిజన్ల పరిధులను పునర్విభజిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదు: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి



అమరావతి: నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రతినిధులు డిప్యూటీ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు పాటించాల్సిన పర్యావరణ నిబంధనలపై పవన్ సమీక్షించారు. ఏ పరిశ్రమ అయినా పర్యావరణానికి, సమాజానికి హాని కలిగించటం ఆమోదయోగ్యం కాదన్నారు. కాలుష్యాన్ని మొదట్లోనే నివారించడం అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు.

ఆక్వా వ్యర్థాల కారణంగా సహజ నీటి వనరులు, భూగర్భజలాలు కాలుష్యం బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతీ పరిశ్రమ నిర్దేశిత ప్రమాణాలు తప్పక పాటించి తీరాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 128 ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా.. 82 యూనిట్ల నుంచి నమూనాలు సేకరించి పరీక్షించామని ఈ సందర్భంగా ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అందులో 49 యూనిట్లు ప్రమాణాలను పాటించడం లేదన్నారు. ఇది జలవనరులపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

దీనిపై పవన్ స్పందిస్తూ.. ఇష్టారాజ్యంగా నిబంధనలు ఉల్లంఘించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఆక్వా పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు నీటి వనరులను కలుషితం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల జీవనాధారానికి, వ్యవసాయానికి, మత్స్య సంపదకు, పర్యావరణ వ్యవస్థలకు ఈ నీటి వనరులే అత్యంత కీలకమన్నారు. పరిశ్రమలు నిర్దేశిత ప్రమాణాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు మత్స్యకార ప్రతినిధులు, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహించి, పర్యావరణ నిబంధనల అమలు, ప్రాసెసింగ్ రంగాల స్థిరమైన అభివృద్ధి గురించి చర్చిస్తామని తెలిపారు.

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు చర్యలు: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రిక్రూట్ మెంట్ మోడల్‌ను ఆసక్తిగా గమనిస్తోంది, మనం అనుసరిస్తున్న విధానాలనే ఇతర రాష్ట్రాలు అనుసరించే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. దీనిపై ఉన్నత విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా స్పందిస్తూ... అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబర్‌లో రాత పరీక్ష నిర్వహణకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లుచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో క్యాంపస్‌ల ఏర్పాటుకు జేఎస్ఎస్ యూనివర్సిటీ, థాపర్ యూనివర్సిటీ, యూపీఈఎస్, జేయూఎస్ యూనివర్సిటీ, బెన్నెట్ యూనివర్సిటీ, సవిత యూనివర్సిటీ వంటివి ఆసక్తి చూపుతున్నాయని అధికారులు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల క్యాంపస్‌ల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాలని, త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1



లక్కిరెడ్డిపల్లి టౌన్ లోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు, వితతులకు, వికలాంగులకు, పెన్షన్ పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రెడిట్‌కార్డు ఛార్జీలు తగ్గిస్తామని.. రూ.3.50 లక్షల స్వాహా



ఇప్పటి వరకు బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డుల నుంచి డబ్బులు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు.. ఇప్పుడు క్రెడిట్ కార్డుదారులను లక్ష్యంగా చేసుకొని రూ.లక్షలు కాజేస్తున్నారు. ఇలాంటి ఘటనే డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలో జరిగింది. క్రెడిట్ కార్డుకు వార్షిక ఫీజు 3,500 ఉంటుందని, వివరాలు అప్‌డేట్ చేస్తే ఫీజు తగ్గిస్తామని చెప్పి.. దాదాపు రూ.3.50 లక్షలు కాజేశారు. గత నెల 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికంగా కార్ల కొనుగోలు, అమ్మకాల వ్యాపారం చేసే ఓంకార్.. ఐదారు క్రెడిట్ కార్డులను వినియోగిస్తుంటారు. 15 రోజుల క్రితం ప్రైవేటు బ్యాంక్ నుంచి కొత్తగా క్రెడిట్ కార్డు ఇస్తామని ఫోన్ రావడంతో బాధితుడు వివరాలు ఇచ్చారు. క్రెడిట్ కార్డు కుడా వచ్చింది. వారం తర్వాత మీరు క్రెడిట్ కార్డు కొత్తది తీసుకున్నారు కదా.. వార్షిక ఫీజు రూ.3,500 చెల్లించాల్సి ఉంటుందని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి చెప్పారు. ఛార్జీలు తగ్గాలంటే ఒక యాక్ ఇన్‌స్టాల్ చేసుకొని వివరాలు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వాట్సప్ నెంబర్‌కు లింక్ పంపించి ఓపెన్ చేయాలని సూచించారు. లింక్ ఓపెన్ చేయగానే ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ అవడంతో క్షణాల్లో ఫోన్ మొత్తం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లింది. నిమిషాల వ్యవధిలో దాదాపు 4 క్రెడిట్ కార్డుల నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నట్లు ఓటీపీలు రావడం, అన్ని క్రెడిట్ కార్డుల నుంచి రూ.3.50 లక్షలు కట్ కావడం జరిగిపోయాయి. మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు.. పోలీసులను ఆశ్రయించాడు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్.. విచారణ వాయిదా

ఖైరతాబాద్ ఉప ఎన్నిక అంశంలో మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు లో విచారణ జరిగింది. అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ విజయారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేశామని కోర్టుకు తెలిపారు. అఫిడవిట్‌లో దానం తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని విజయారెడ్డి తరఫు న్యాయవాది చెప్పారు. గతంలో వేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని విజయారెడ్డి కోరారు.

# ఈసీ కార్యాలయం తగలబడిపోతుంది: దానం

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మాత్రం మామూలుగా ఉండదు. ఎన్నికల కమిషనర్ కార్యాలయం తగలబడిపోతుంది" ఆయన అంటూ వ్యాఖ్యానించారు.

ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నేతలు వ్యవస్థీకృతమైన ఓట్ చోరీకి పాల్పడుతున్నారని.. ఈసీ తక్షణమే స్పందించి, తొలగించిన ఓట్లను యథావిధిగా పునరుద్ధరించాలని దానం డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు, పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలంటూ ఆమె దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో, పిటిషన్ తదుపరి విచారణ ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఎల్‌నినో ప్రభావం..

## ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే: వాతావరణశాఖ

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చలి తీవ్రత తక్కువగానే ఉంటుందని పేర్కొంది. అక్టోబర్‌లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. అక్టోబర్ నుంచి డిసెంబర్ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని పేర్కొంది. దేశవ్యాప్తంగా అక్టోబర్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే వీలుందని తెలిపింది. తెలంగాణలో ఈ సీజన్‌లో 18 శాతం లోటు వర్షపాతం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. అత్యధిక లోటు వర్షపాతం జాబితాలో నల్గొండ, నిర్మల్, జోగులాంబ గద్వాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు ఉన్నట్లు పేర్కొంది.

## హైదరాబాద్ వాసులకు భారీ శుభవార్త.. ఆర్టీసీ, మెట్రో సర్వీసులకు కామన్ పాస్.. ఒక్కసారి కొంటే..



హైదరాబాద్ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నగరంలోని బస్సులు, మెట్రోలో ప్రయాణం మరింత సులభతరం కానుంది. బస్సులు, మెట్రోలలో ప్రయాణించాలంటే ప్రతీసారి టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ఒకే పాస్‌తో ఆర్టీసీ బస్సులతో పాటు మెట్రోలలో కూడా ప్రయాణం చేయవచ్చు. మెట్రోలలో ఫిజికల్ టికెట్ తీసుకోవాలంటే కౌంటర్ల వద్ద క్యూలైన్లలో నిల్చోవాల్సి ఉంటుంది. దీని వల్ల సమయం వృథా అవుతుంది. ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకోవాలన్నా రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు చాలా సమయం పడుతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు రేవంత్ సర్కార్ కామన్ పాస్‌ను తీసుకొచ్చింది. దీని వల్ల పదే పదే టికెట్ తీసుకోవాల్సిన పని లేకపోవడం వల్ల వేగవంతమైన ప్రయాణం చేయవచ్చు.

**మెట్రో, ఆర్టీసీ సేవలకు ఉమ్మడి పాస్**

ఆర్టీసీ, మెట్రో సర్వీసుల కోసం కామన్ పాస్‌ను అక్టోబర్ 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించనుంది. ప్రజాభవన్‌లో జరగనున్న కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీనిని లాంచ్ చేయనున్నారు. ఇందులో భాగంగా రోజువారీ, వారం రోజులు, నెలవారీ పాస్‌లను ప్రవేశపెడతారు. రోజువారీ పాస్ ధర రూ.400గా ఉండనుండగా.. నెలవారీ పాస్ ధర రూ.8500గా నిర్ణయించారు. పాస్‌తో మెట్రో, ఆర్టీసీ బస్సులు రెండింటిల్లోనూ నగర పరిధిలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నమాట. రోజూ ప్రతీ బస్సులో, మెట్రోలో టికెట్ తీసుకోవాల్సిన పని తప్పుతుంది. తెలంగాణ ప్రభుత్వం, టీజీఎస్‌ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ సంయుక్తంగా ఈ కామన్ పాస్‌ను తీసుకొస్తున్నాయి. రేపటి నుంచే ఈ పాస్‌లను ప్రజలు కొనుగోలు చేయవచ్చు. ఈ పాస్ హైదరాబాద్ పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో లగ్జరీ, ఎలక్ట్రిక్, ఏసీ బస్సుల్లో వర్తిస్తుంది. ఇక మెట్రోలలో కూడా వర్తిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు ఈ పాస్‌లు చెల్లుబాటు అవుతాయి. దీంతో శివారు ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడనుంది.

**యాప్‌లోనే ఆర్టీసీ టికెట్ బుకింగ్..**

ఆర్టీసీ టికెట్ బుకింగ్ మరింత సులువు కానుంది. యాప్‌లో టికెట్ పొందే విధానం తీసుకొస్తుంది. రోజువారీ టికెట్‌తో పాటు డే, వీక్లీ, నెలవారీ పాస్‌లను యాప్ ద్వారానే పొందవచ్చు. దీని ఫిజికల్ టికెట్ అవసరం ఉండదు. అక్టోబర్ 2న ఈ కొత్త సిస్టమ్‌ను టీజీఎస్‌ఆర్టీసీ ప్రారంభించనుంది. ఇప్పటివరకు పాస్ తీసుకోవాలంటే ఆర్టీసీ కౌంటర్లకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పటినుంచి ఆ బాధ తప్పుతుంది. సులువుగా మొబైల్ యాప్ ద్వారానే ఆర్టీసీ పాస్‌లు పొందవచ్చు. ఇక ఉమ్మడి పాస్ వల్ల టికెట్ కష్టాలు తొలగిపోనున్నాయి.

## బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి



మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విహారయాత్రలో భాగంగా బీచ్‌కు వెళ్లిన విద్యార్థుల్లో ఎనిమిది మంది నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణె జిల్లాలోని ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు, సిబ్బంది రాయ్‌గఢ్ జిల్లాలోని దివేఅగర్ బీచ్‌కు పిక్నిక్‌కు వెళ్లారు. వీరిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు ఉపాధ్యాయులు సహా మొత్తం 48 మంది ఉన్నారు. ఈ క్రమంలోనే సముద్రంలో దిగిన ఎనిమిది మంది విద్యార్థులు నీటి లోతు, ప్రవాహాన్ని అంచనా వేయలేక కొట్టుకుపోయారు. సమాచారం అందిన వెంటనే

# వయోవృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1, 2026:**





వయోవృద్ధులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, వయోవృద్ధుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, వయోవృద్ధుల అనుభవం, వారి సలహాలు, సూచనలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఆస్తులు, భూములను పిల్లలకు బదలాయించిన అనంతరం నిర్లక్ష్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆస్తిపాస్తులు లేని వయోవృద్ధులను వారి పిల్లలు బాధ్యతగా చూసుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు సమాజానికి విలువైన సంపద అని, కుటుంబానికి పెద్దలుగా వారు అందించే అనుభవం సమాజానికి కూడా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వయోవృద్ధుల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ముఖ్యమని, వయోవృద్ధులు క్రమం తప్పకుండా నడక, యోగా వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలను కొనసాగించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాల ద్వారా వయోవృద్ధులకు రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో చట్టాన్ని అమలు చేయడం, గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారు 35 వేల 250 మంది వయోవృద్ధులు వృద్ధాప్య పింఛన్లు పొందుతున్నారని, ప్రతి నెలా పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమంపై సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ వయోవృద్ధులు తమకు కల్పించిన చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం--2007లోని సెక్షన్ 23 ప్రకారం, వయోవృద్ధులు బదలాయించిన ఆస్తికి సంబంధించిన పరిస్థితులలో తగిన సందర్భాలలో ఆర్.డి.ఓ. కు బదలాయింపును రద్దు చేసే అధికారం ఉంటుందని వివరించారు. సెక్షన్ 24 ప్రకారం వయోవృద్ధులను, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు, జరిమానా వంటి నిబంధనలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, నిబంధనల ప్రకారం వారి జీతం నుంచి తల్లిదండ్రుల పోషణకు చెల్లింపులు చేయించే అవకాశం ఉన్నాయని తెలిపారు. చట్టంలోని నిబంధనలను పాటించని వారికి జరిమానా, శిక్ష వంటి చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి మంగళవారం డే కేర్ సెంటర్లలో వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వయోవృద్ధుల సమస్యలు, సహాయం కోసం 14567 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులను అధికారులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01, 2026:**





జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, పారిశుధ్య, సంక్షేమ, విద్యా కార్యక్రమాల నిర్వహణను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో కొనసాగుతున్న నగరాభివృద్ధి పనులను ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనుల కోసం గుర్తించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలకు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యటనలో భాగంగా ఒక ఇంటి వద్ద నీరు వృథాగా పోతుండటాన్ని గమనించి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ ఆధారిత హాజరు నమోదును పరిశీలించి విద్యార్థుల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైన అదనపు బోధన అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపు పేరుతో కంటి అద్దాల విక్రయాలా?

**●ఉచితంగా జనరిక్ మందులు.. రూ.600 నుంచి రూ.1,000 వరకు కంటి అద్దాల విక్రయం**

**●ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా పరిశీలనలో వెలుగులోకి వచ్చిన వ్యవహారం**

**కడ్తాల్ న్యూస్ (అక్టోబర్ 1)జనసముద్రం**





మక్త మాదారం గ్రామ పంచాయతీ భవనం లో నిర్వహించిన ప్రైవేట్ దవాఖాన హెల్త్ క్యాంపు లో కంటి అద్దాల విక్రయాలపై ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. హెల్త్ క్యాంపు పేరుతో కొన్ని జనరిక్ మందులను ఉచితంగా అందిస్తూ, కంటి పరీక్షల అనంతరం అవసరమని చెప్పి కంటి అద్దాలను రూ. 600 నుంచి రూ. 1,000 వరకు విక్రయిస్తున్నట్లు ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా పరిశీలనలో గుర్తించినట్లు తెలిపారు.

ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే కార్యక్రమాల పేరుతో నిర్వహించే క్యాంపుల్లో ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ, అలాగే ఏదైనా వస్తువు లేదా వైద్య పరికరాల విక్రయం జరుగుతున్నట్లయితే, సంబంధిత సంస్థలకు అనుమతులు ఉన్నాయా? ధరలు ఎలా నిర్ణయించారు? వినియోగదారులకు బిల్లులు ఇస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత అవసరమని ఆర్టీఐ కార్యకర్త శ్రీకాంత్ గుప్తా పేర్కొన్నారు.

ఈ విషయాన్ని కడ్తాల్ ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లగా, ఈ వ్యవహారంతో తమ కార్యాలయానికి సంబంధం లేదని సమాధానం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

**అధికారుల పరిశీలనకు డిమాండ్**

హెల్త్ క్యాంపు నిర్వహించిన సంస్థకు అనుమతులు ఉన్నాయా? కంటి పరీక్షలు నిర్వహించేందుకు అర్హత కలిగిన వైద్య సిబ్బంది ఉన్నారా? కంటి అద్దాల విక్రయానికి సంబంధించిన బిల్లులు, ధరల వివరాలు, సంస్థ అనుమతులు ఏమిటి? ఉచిత ఆరోగ్య శిబిరం పేరుతో వాణిజ్య విక్రయాలు జరిగాయా? అనే అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ, సంబంధిత పంచాయతీ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్ శ్రీకాంత్ గుప్తా కోరారు.

# అంతర్జాతీయ అబాకస్ పోటీలో చాణక్య అకాడమీ విద్యార్థుల ఘన విజయం బండి రమేష్

**జనసముద్రము న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 2**



కూకట్‌పల్లి: అంతర్జాతీయ అబాకస్ పోటీలో చాణక్య అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం ఎంతో గర్వకారణమని టీ పి సి సి వైస్ ప్రెసిడెంట్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అంతర్జాతీయ అబాకస్ పోటీలో విజయం సాధించిన చాణక్య అకాడమీ విద్యార్థులను బండి రమేష్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, కేవలం 8 నిమిషాల్లో 200 గణిత సమస్యలను వేగంగా, ఖచ్చితంగా పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం విద్యార్థుల ఏకాగ్రత, పట్టుదల, ప్రతిభకు నిదర్శనమని అన్నారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ట్రైనర్ల కృషి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ పోటీలో టీ . లాలిన్ హరివంశ్ ప్రథమ బహుమతి, ఏ శ్రీయాన్ష్ మరియు ఖ. జెష్విక ఐరా ద్వితీయ బహుమతులు సాధించారు. ట్రైనర్ శ్రీమతి చంద్రిక ఐనాపూడి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ఘన విజయాన్ని సాధించారు.

విద్యార్థులు సాధించిన ఈ విజయం కూకట్‌పల్లి ప్రాంతానికి గర్వకారణమని, భవిష్యత్తులో కూడా వారు మరిన్ని విజయాలు సాధించి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని బండి రమేష్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె శివ, శ్రీనివాస్, వాజిద్ పాషా,పులి శివకుమార్ గౌడ్, రామారావు, పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న పట్వారీ శశిధర్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 2**



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనారోగ్య కారణంగా చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఫ్ ద్వారా మంజూరైన చెక్కులను "శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ నల్లగండ్ల లోని వారి కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించినవారికి నియోజకవర్గంలోని 25 మందికి రూ 14,95,000/- మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ లబ్ధిదారులకు ఆపద సమయంలో, బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని,ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ సహాయ నిధి సకాలంలో మద్దతు అందించడం ద్వారా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడుతుందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి, ఇన్‌చార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి మరియు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపట్వారీ శశిధర్ ఇతర సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళ నాయకులు, లేబర్ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, యువకులు, లభిదారులు, ప్రజలు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి,

**●రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1, 2026:**



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, మ్యాపింగ్ కాని ఓటర్లు, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, వారి ఇండ్లకు వెళ్లి వారి నుంచి ధృవపత్రాల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి బూత్ స్థాయి అధికారులు ఓటర్ల ఇండ్ల వద్దకు వెళ్లి అవసరమైన ధ్రువపత్రాలను సేకరించాలని తెలిపారు. ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నోటీసులు జారీ చేయబడిన ఓటర్లకు సంబంధించి వారి ఇండ్ల వద్ద అవసరమైన ధ్రువపత్రాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఎఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# అంతర్జాతీయ అబాకస్ పోటీలో చాణక్య అకాడమీ విద్యార్థుల ఘన విజయం బండి రమేష్

**జనసముద్రము న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 2**

కూకట్‌పల్లి: అంతర్జాతీయ అబాకస్ పోటీలో చాణక్య అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం ఎంతో గర్వకారణమని టీ పి సి సి వైస్ ప్రెసిడెంట్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అంతర్జాతీయ అబాకస్ పోటీలో విజయం సాధించిన చాణక్య అకాడమీ విద్యార్థులను బండి రమేష్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, కేవలం 8 నిమిషాల్లో 200 గణిత సమస్యలను వేగంగా, ఖచ్చితంగా పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం విద్యార్థుల ఏకాగ్రత, పట్టుదల, ప్రతిభకు నిదర్శనమని అన్నారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ట్రైనర్ల కృషి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ పోటీలో టీ . లాలిన్ హరివంశ్ ప్రథమ బహుమతి, ఏ శ్రీయాన్ష్ మరియు ఖ. జెష్విక ఐరా ద్వితీయ బహుమతులు సాధించారు. ట్రైనర్ శ్రీమతి చంద్రిక ఐనాపూడి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ఘన విజయాన్ని సాధించారు.

విద్యార్థులు సాధించిన ఈ విజయం కూకట్‌పల్లి ప్రాంతానికి గర్వకారణమని, భవిష్యత్తులో కూడా వారు మరిన్ని విజయాలు సాధించి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని బండి రమేష్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె శివ, శ్రీనివాస్, వాజిద్ పాషా,పులి శివకుమార్ గౌడ్, రామారావు, పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఫకీర్‌పూర్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**●ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రూ.60 వేల ఆర్థిక సాయం**

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి ।ఫకీర్‌పూర్ । అక్టోబర్ 1**



నాంపల్లి మండలంలోని ఫకీర్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీమతి కల్లాల అనసూయమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 60 వేల విలువైన చెక్కును బుధవారం అందజేశారు. మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కత్తి రవీందర్ రెడ్డి గారి ఆశీస్సులతో ఈ ఆర్థిక సహాయం మంజూరైనట్లు నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజు (సంజీవరెడ్డి) ఏరెడ్ల రఘుపతి రెడ్డి తదితరుల సహకారంతో గ్రామ పెద్దలు మారం వెంకట్ రెడ్డి పగిల్ల విజయలక్ష్మి పగిల్ల వెంకటయ్య ఆధ్వర్యంలో అనసూయమ్మకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లాల యాదగిరి రెడ్డి కల్లాల కృష్ణారెడ్డి ముదిగొండ రమేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నూకలి గిరి అలాగే రాజగోపాల్ రెడ్డి అభిమానులు కొత్తగొల్ల నరేష్ శివ అనిల్ శిరమోని ముదిగొండ మల్లయ్య సాలయ్య ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు

# పశువైద్యశాలతో పాడి రైతులకు ఎంతో మేలు: ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి

**•పశువైద్యశాలను ప్రారంభించిన ఎంపీ ,ఎమ్మెల్యే**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01**





పశువైద్యశాలతో మారుమూల గ్రామాల్లోని పాడి రైతులకు మేలు చేకూరుతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.గురువారం మాచర్ల మండలం అచ్చమ్మకుంట గ్రామంలో నూతనంగా ప్రభుత్వ పశు వైద్య శాలను నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు.టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పశువైద్యశాల ఏర్పాటుతో పాడి రైతులకు,మూగ జీవాలకు ఎన్నో రకాలుగా మేలు చేకూరుతుందన్నారు.వెనుకబడిన ప్రాంతమైన మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.రెండున్నర ఏళ్ల లోనే మాచర్లలో వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు.జల జీవన్ మిషన్,అమృతస్కీం పథకం,నాగార్జున సాగర్ లో టూరిజం అభివృద్ధి ,రహదారులు అభివృద్ధి పనులతో పాటు వరికిపూడి సెల పనులు వేగవంతం అవుతున్నాయన్నారు.రైతాంగానికి మేలు చేయాలని లక్ష్యం తో సీఎం చంద్రబాబు 36 ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్ణయించి వాటిని పూర్తి చేసేందుకు శరవేగంగా అడుగులు వేస్తున్నాన్నారు. ముందుగా విద్యార్థులతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్, హస్తకలల అభివృద్ధి సంస్థ చైర్మన్ మంజుల రెడ్డి,శ్రీశైలం పి ఓ శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము,రాష్ట్ర ఎస్సి సెల్ సభ్యుడు మేకల దాసు,నేరేటి వీరాస్వామి యాదవ్,గుండాల శ్రీను,సుధాకర్ రెడ్డి,రాంసింగ్,జబ్బార్ నాయక్,గుండల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు ఉపసర్పంచ్ ది.... క్షమాపణ సర్పంచ్ ది.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 1.**

**- సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపిన మీడియా మిత్రులు.**



గత వారం రోజులుగా పినపాక మండలం ,తోగ్గూడెం పంచాయతీలో వస్తున్న వార్తా కథనాలపై స్థానిక ఉప సర్పంచ్ అచ్చా నవీన్ సీనియర్ జర్నలిస్ట్ కన్నె రమేష్ పై వ్యక్తిగత దూషణలు చేసి కించపరిచిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఈరోజు తోగ్గూడెం పంచాయతీ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉప సర్పంచ్ అచ్చా నవీన్ చేసిన తప్పుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, అతని వ్యాఖ్యల వల్ల పంచాయతీకి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ తరపున సోదర భావంతో తానే మీడియా మిత్రులకు క్షమాపణలు తెలియజేస్తున్నానని సర్పంచ్ ప్రకటించారు.మీడియా అంటే తమకు ఎంతో గౌరవం ఉందని, గ్రామంలో చేసే అభివృద్ధిలో ఎప్పటికీ మీడియా తోడుండాలని కోరారు.సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ.. శభాష్ సర్పంచ్ అంటూ అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాటి జాన్ బాబు, కోరం భూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిమల్ల సతీష్ చారి, అంకతి సిద్ధయ్య, కొంపెల్లి మల్లేష్, సల్లూరు లక్ష్మయ్య, కోరం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు,

**•జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1, 2026:**



రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాలలో ప్రాణాలు కాపాడవచ్చని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-మంచిర్యాల జిల్లా రక్త నిధి కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా తలసేమియా, సికిల్ సెల్, రక్తహీనత వంటి వ్యాధులతో బాధపడుతున్న వారితో పాటు ప్రమాదాలలో గాయపడి అత్యవసరంగా రక్తం కావలసి ఉన్నవారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్త నిధి కేంద్రానికి రక్తదాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యా సంస్థలు, సింగరేణి సంస్థ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల యాజమాన్యాలు, స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వాహకులు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందిస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మంది ప్రాణాలను కాపాడటంలో రక్తదాతల సహకారం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, రక్తదానం ద్వారా అత్యవసర సమయంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

అనంతరం అత్యధిక సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్తదాతలు, ప్లేట్లెట్స్ దానం చేసిన స్వచ్ఛంద రక్తదాతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా ప్రతినిధులు, సిబ్బంది, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ అనిత.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 1.**



పినపాక మండలం, బొమ్మరాజు పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ సనప అనిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు, పాఠశాలపై ఆసక్తి కలిగించడంలో ఏకరూప దుస్తులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమాజంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకం..!





**-సఖీ వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ..!**

**-ముఖ్య అతిథులుగా ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01**

సమాజంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రూ.60 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సఖీ వన్ స్టాప్ భవనానికి ఎంపీ, ఎమ్మెల్యే లు భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలానే అంగన్ వాడీల నూతన భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్డీవో మురళీ, ప్రత్యేక అధికారి గబ్రూనాయక్, తహశీల్దార్ కిరణ్ కుమార్, సీడీపీవో కృష్ణవేణి, పార్టీ నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

**•విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత**

**-- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**(జన సముద్రం న్యూస్)**

**జగిత్యాల జిల్లా బ్యూరో**






ఉత్సాహంగా అలరించిన 'ఆరా 2కే26 -- ఏ జెన్‌జీ గాలా'

జగిత్యాల, అక్టోబర్ 1:

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ కళాశాలలను ప్రోత్సహిస్తున్నారని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), జగిత్యాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఆరా 2కే26 -- ఏ జెన్‌జీ గాలా' ఫ్రెషర్స్ పార్టీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యా ప్రమాణాలను పెంపొందించుకుంటూ ముందుకు సాగుతోందని ప్రశంసించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ప్రభుత్వం పలు నూతన కోర్సులను ప్రవేశపెడుతోందని తెలిపారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలకు సంబంధించిన బీఎఫ్ఎస్ఐ, ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించిన ఏఈడీపీ కోర్సులు విద్యార్థినుల్లో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మిశ్రమ విద్యా విధానం తప్పనిసరిగా మారుతోందని, సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కృత్రిమ మేధస్సు ఎన్నటికీ ఉపాధ్యాయుడి స్థానాన్ని భర్తీ చేయలేదని స్పష్టం చేశారు.

కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రముఖ సామాజిక సేవకులు, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ జగిత్యాల ఇన్‌చార్జి శ్రీ మంచాల కృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులు విద్యతో పాటు సేవాభావం, క్రమశిక్షణ, మానవీయ విలువలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో మానవీయ విలువలు, సృజనాత్మకత, నైతికత, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.

కళాశాల విద్యార్థుల కోసం సుమారు రూ.50 వేల విలువైన పుస్తకాలను తనవంతు సహాయంగా గ్రంథాలయానికి అందిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, వివిధ రాష్ట్రాల సాంస్కృతిక నృత్యాలు, సినీ గీతాలకు అనుగుణంగా చేసిన నృత్య ప్రదర్శనలు, గీతాలాపనలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి. విద్యార్థినులలోని కళాత్మక ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను ఈ వేడుకలు చాటిచెప్పాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు రాజు, సీనియర్ జర్నలిస్టు టీవీ సూర్యం, వార్డు సభ్యులు తిరుమలయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. ప్రమోద్ కుమార్, అధ్యాపకులు ప్రొఫెసర్ వి. వరప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. వాసవి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి. రాంచంద్రమ్, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ కుమారి జి. నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. సుజాత, చరిత్ర విభాగాధిపతి ఎస్. మల్లికార్జున్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎన్. సంగీత రాణి, డాక్టర్ జి. శ్రీలత, డా. జమున తదితర అధ్యాపకులు, 1000 మందికి పైగా విద్యార్థినులు పాల్గొన్నారు.

-- ప్రిన్సిపాల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), జగిత్యాల

ఇందులో ప్రధాన హెడ్లైన్‌గా "కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల" ఉంచితే పత్రికలో బలంగా ఉంటుంది. ముఖ్యాంశాన్ని మరింత ఆకర్షణీయంగా కావాలంటే "విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట" అనే సబ్‌హెడ్లైన్ కూడా బాగా సరిపోతుంది.

# క్రైస్తవుల అభివృద్ధి ప్రదాత కెప్టెన్ నల్లమల ఉత్తంకుమార్ రెడ్డి

**•ఈరోజు హుజూర్ నగర్ లోని సమాధుల తోటను ఉచితంగా నియోజకవర్గ పాస్టర్స్ సందర్శించారు**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 2 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**



ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు కే సతీష్ ప్రార్థించారు మరియు గౌరవ అధ్యక్షులు కేజే ఉదయ్ బాబు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి హుజూర్నగర్ పట్టణంలో క్రైస్తవుల కు సమాధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గౌరవ మంత్రిగారు ఉత్తంకుమార్ రెడ్డి గారు క్రైస్తవుల చిరకాల కోరిక ను నెరవేర్చారు ఇకమీదట క్రైస్తవుల గౌరవంగా తమ చివరి మజిలీ జరుపుకోవాలని బాగా 70 లక్షల రూపాయలతో అధునాతనంగా అన్ని సౌకర్యాలతో సమాధుల తోట నిర్మించినందుకు మా క్రైస్తవ సమాజం పక్షాన మంత్రి మొత్తం కుమార్ రెడ్డి గారి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపినారు

# ప్రైమరీ పాఠశాలకు ఫ్యాన్ వితరణ చేసిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 01.**



పినపాక మండలం, సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల మహిళా అధ్యక్షురాలు తాటి సుచరిత ఆధ్వర్యంలో ఫ్యాన్ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు కనితి శ్రీవిద్య, సనపాల చరం రాణి, సీతారాంపురం గ్రామ పంచాయతీ మహిళా నాయకులు కనితి విజయలక్ష్మి, సిలకల నాగలక్ష్మి, వాడా అనసూయ, దుర్గం విజయశాంతి,ముఖ్య నాయకులు చూడ శాంతారావు, ప్రసాద్, కనితి శ్రీను, బోడపాటి మణికంఠ, దుర్గం వెంకటేష్, సల్లూరు నరసింహారావు, కొమరం సత్యం, కోసం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరులో ఘనంగా అఖండ అన్న సమారాధన

**మొగల్తూరు అక్టోబర్ 01 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



వినాయక చవితి వేడుకల ముగింపు సందర్భంగా మొగల్తూరు వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని పాతకాలువ వద్ద గురువారం రాత్రి భారీ అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ అన్న సమారాధనకు భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి వేడుకల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ,ఎమ్మెల్యే ..





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01**

మాచర్ల మండలం అచ్చమ్మకుంట గ్రామంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు ,మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ పంపిణీ చేశారు.అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో వృద్ధులు, వికలాంగులు,వితంతువులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్, టీడీపీ యువనేత జూలకంటి అక్కిరెడ్డి,పంగులూరి పుల్లయ్య,చిరంజీవి రెడ్డి,వీరాస్వామి,గుండాల శ్రీను,జబ్బార్ నాయక్,జల్లెల కొండలు,రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం
శుక్రవారం అక్టోబర్ 02, 2026

# ప్రముఖ 13,,కంపినీలతో మెగా జాబ్ మేళా

**•84మందికి ఉద్యోగాలు**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 1**

అల్లూరి జిల్లా
13 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళా -- 84 మంది అభ్యర్థుల ఎంపిక
యువత నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి: కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఉమామహేశ్వరరావు
2026: జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి, ఐఏఎస్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ. పి ఎస్. ఎస్.డి. సి) ఆధ్వర్యంలో బుధవారం 13 ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను పరిచయం చేయడం, వారి విద్యార్హతలు మరియు నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ఈ జాబ్ మేళాను నిర్వహించారు.
228 మంది అభ్యర్థుల హాజరు -- 84 మందికి ఉద్యోగాలు
ఈ మెగా జాబ్ మేళాకు మొత్తం 228 మంది అభ్యర్థులు హాజరై వివిధ కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలు, ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు.
అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు మరియు ఉద్యోగానికి అవసరమైన అర్హతలను పరిశీలించిన అనంతరం వివిధ కంపెనీలలో నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా 84 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీలలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, విధులు, పని ప్రదేశాలు మరియు ఇతర ఉద్యోగ సంబంధిత అంశాలపై వివరాలు అందించారు.
ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత తమ నైపుణ్యాలను







నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.
తమకు లభిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యోగం కోసం అవసరమైతే ఇతర ప్రాంతాలకు వెళ్లి కూడా తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు.
ఉద్యోగ అన్వేషణలో కేవలం స్థానిక అవకాశాలకే పరిమితం కాకుండా, తమ నైపుణ్యాలకు సరిపోయే అవకాశాలను విస్తృతంగా అన్వేషించాలని ఆయన పేర్కొన్నారు.
నైపుణ్యాభివృద్ధి -- ఉపాధికి వారధిగా (ఏ పి ఎస్. ఎస్ డి. సి )జాబ్ మేళాలు
ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలు యువతను ఉద్యోగదాతలతో నేరుగా అనుసంధానం చేయడంలో కీలకంగా నిలుస్తున్నాయని అధికారులు తెలిపారు.
ఇలాంటి జాబ్ మేళాల ద్వారా యువతకు వివిధ రంగాల్లోని ఉద్యోగ అవకాశాలు, కంపెనీల అవసరాలు, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.
అలాగే ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు తమ విద్యార్హతలు, నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు.
యువతకు మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు
జిల్లాలో యువతకు మరిన్ని నైపుణ్యాభివృద్ధి, శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడానికి ఏ. పి. ఎస్. ఎస్. డి. సి మరియు సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.
స్థానికంగా లభించే ఉద్యోగ అవకాశాలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు మరియు వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలపై యువతకు సమాచారం అందిస్తూ, వారి నైపుణ్యాలకు అనుగుణంగా సరైన ఉపాధి అవకాశాలను పొందేలా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమం ద్వారా యువతలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన, నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగదాతలతో ప్రత్యక్ష అనుసంధానం మరియు ఉపాధి సాధనకు అవసరమైన ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడింది.
అధికారులు, కంపెనీల, హెచ్ అర్ ప్రతినిధుల పాల్గొనడం
ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జి. ప్రశాంత్ కుమార్, టూరిజం ఆఫీసర్ శ్రీ చలపతిరావు, ఏ. డి. ఎస్. డి. ఓ శ్రీ కొండ్రావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీ నవీన్, వివిధ కంపెనీలకు చెందిన హెచ్ అర్ మేనేజర్లు, ఏ. పి. ఎస్ ఎస్.డి. సి.సిబ్బంది, అభ్యర్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.
జిల్లా యంత్రాంగం,ఏ. పి. ఎస్. ఎస్.డి. సి మరియు వివిధ పరిశ్రమల మధ్య సమన్వయంతో ఇలాంటి జాబ్ మేళాలను నిర్వహించడం ద్వారా "నైపుణ్యానికి తగిన ఉద్యోగం -- యువతకు మెరుగైన భవిష్యత్తు" లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.
జిల్లా పౌర సంబంధాల అధికారి డి. పి ఆర్వో అల్లూరి సీతారామరాజు జిల్లా

# గ్రామాలాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

**•తుందుర్రు గ్రామంలో అన్ని సీసీ రోడ్లు, డ్రెయిన్లు వేయిస్తా**

**•పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లో చేసి పలు రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**•తుందుర్రు గ్రామంలో ముగ్గురు ఎంపీటీసీలకు సత్కారం**

**భీమవరం అక్టోబర్ 01 జనసముద్రం ప్రతినిధి**

గ్రామాలాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని, అప్పుడే అన్ని గ్రామాలను అభివృద్ధి చేయవచ్చునని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం తుందుర్రు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే



అంజిబాబు శంకుస్థాపనలు చేశారు. ముందుగా తోట రామకృష్ణ గారి ఇంటి వద్ద సీసీ రోడ్ ప్రారంభం, చినపేట చెరువు రేవు నిర్మాణానికి శంకుస్థాపన, అరేటి సత్యనారాయణ ఇంటి వద్ద నుండి అరేటి కాశీ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైన్ కు శంకుస్థాపన, ఆరేటి రామకృష్ణ ఇంటి నుండి యాతం శ్రీనివాస్ ఇంటి వరకు సిసి రోడ్ కు శంకుస్థాపన, దేవరకొడు మురుగుకాలువ గట్టు వద్ద నుండి చీడే చంద్రరావు ఇంటి వరకు సీసీ రోడ్ ప్రారంభం, చీడే కృష్ణ ఇంటి వద్ద నుండి తుందుర్తి శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్ శంకుస్థాపన, ముత్యాలమ్మ అమ్మవారి గుడి వద్ద కొత్తగా



నిర్మించిన రజకులు రేవును ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అనంతరం ముత్యాలమ్మ అమ్మవారి గుడి వద్ద భీమవరం మండలం జనసేన పార్టీ తరపున గెలిచిన ఎంపీటీసీ సభ్యుల పదవి కాలం ముగిసినందున 3 ఎంపీటీసీ సభ్యులను సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పదవి కాలం ముగిసిన ప్రజాసేవలో నిరంతరం ఉండాలని, ప్రజాసేవలోనే సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పేదలకు సేవలు 2.0 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.వి.యస్.వి.ప్రసాద్

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం అక్టోబర్ 1:దొడ్డిపట్ల గ్రామంలో జరిగిన పెదలకు సేవలు 2.0 కార్యక్రమం లో జిల్లా మత్స్యశాఖ అధికారి మరియు కైకలూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఆర్ వి యస్ వి ప్రసాద్ పాల్గొన్నారు
ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు "పేదల సేవలో 2.0" కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.




ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం, ప్రయోజనాలు మరియు ప్రభుత్వ సేవలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకువాడ బలరామరాజు, డ్రైనేజీ డి ఇ రామకృష్ణ, కైకలూరు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఇంచార్జ్ జి



అప్పారావు, మండల విద్యాశాఖ అధికారి, ఫిషరీస్ ఏడి, విద్యుత్ శాఖ ఏఈ, ఐసిడిసి సూపర్వైజర్, మండల పరిషత్ ఏవో, ఏ బాల శంకర రావు దొడ్డిపట్ల గ్రామ ప్రత్యేక అధికారి,డ్వాక్రా ఎపిఎం, ఉపాధి హామీ ఎపిఓ చరణ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ జిఎస్ సాయి తేజ, వీఆర్వో మేక రామస్వామి ఫీల్డ్ అసిస్టెంట్ గంగుల వీరాంజనేయులు మరియు సచివాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**(జన సముద్రం )(నాయక్) (రాజుపాలెం)**

మండలం కోట నెమలిపురి గ్రామంలోని పాల కేంద్రం దగ్గర
లి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం: సందర్భంగా పై అధికారులు రోనంకి గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ మరియు ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారము డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఆధ్వర్యంలో పెద్దలకు రక్త పరీక్షలు మరియు వైద్య సేవలు నిర్వహించి వారు మాట్లాడుతూ వృద్ధుల పట్ల గౌరవం తెలపడానికి మరియు వారి సమస్యలపై అవగాహన పెంచడానికి ఈ రోజును నిర్వహిస్తారు.వృద్ధుల వ్యాధుల నిర్వహణ -- నివారణోపాయాలు
వృద్ధాప్య వ్యాధులను పూర్తిగా నయం చేయలేకపోయినా, సరైన జాగ్రత్తలతో నియంత్రించవచ్చు అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరిచారు




1. సమతుల్య ఆహారం: పోషకాలు అధికంగా ఉండే పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు మరియు తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని అందించాలి.
2. క్రమబద్ధమైన వ్యాయామం: వృద్ధుల శరీరానికి తగినట్లుగా తేలికపాటి నడక, యోగా లేదా ప్రాణాయామం చేయడం వల్ల కీళ్ల నొప్పులు తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుంది. 1. రెగ్యులర్ హెల్త్ చెకప్స్: రక్తపోటు, మధుమేహం మరియు గుండె పనితీరును క్రమం తప్పకుండా వైద్య పరీక్షల ద్వారా పర్యవేక్షించాలి.
2. మానసిక ఆదరణ: వృద్ధులకు అన్నిటికంటే ముఖ్యంగా కావలసింది కుటుంబ సభ్యుల ప్రేమ మరియు ఆదరణ. వారితో సమయం గడపడం వల్ల వారిలో ఒంటరితనం పోయి, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. వచ్చినవారందరికీ రక్త పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య సమస్యలకు పంపిణీ చేయడం జరిగింది మరియు యోగా టీచర్ వెంకటరమణ ద్వారా వారికి యోగా ప్రాణాయామం ధ్యానం గురించి తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణరెడ్డి రత్నారెడ్డి వెంకయ్య నాగేశ్వరరావు షేక్ అల్లా బడే సాహెబ్ సైదాబీ భాస్కర్ రావు సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ మొదలగు వారు పాల్గొన్నారు

# వినుకొండ రోడ్డులో మహిళ దారుణ హత్య

**మరిదే హత్య చేసినట్లు అనుమానం..**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 1;**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని వినుకొండ రోడ్ లో గల పెద్ద మసీదు పరిసర ప్రాంతాల్లో రమావత్ శ్రీ లక్ష్మీ భాయ్ (35) దారుణ హత్యకు గురి అయింది. బంధువుల సమాచారం మేరకు.. మృతురాలి సొంత మరిది తన బంగారాన్ని తాకట్టు పెట్టుకొని విడిపించకపోవడంతో వివాదం చెలరేగి హత్యకు దారితీసింది. లక్ష్మీబాయి తన బంగారం కావాలని తన మరిది బాబా నాయక్ ను అడగటంతో వివాదం కాస్త హత్యకు దారి తీసినట్లు తెలుస్తుంది ముందుగా లక్ష్మీబాయి తన భర్తకి ఫోన్ ద్వారా గొడవ జరిగినట్లు చెప్పిందని ఇంటికి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానంతో తాళం పగలగొట్టగా తన భార్య లక్ష్మీబాయి ఉరివేసుకొని వేలాడుతున్నట్లు కనిపించిందని భర్త ఆంజనేయ నాయక్



తెలిపాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారంపూడి సీఐ ఆవుల భాస్కర్ తెలియజేశారు.

# కృష్ణపట్నం హై స్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గా నాగరాజు

**నెల్లూరు, అక్టోబర్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గా తొండమ నాటి నాగరాజు, ఉప చైర్మన్ గా శీనమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఎన్నికలు జరిగినాయి. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఎలిమెంటరీ స్కూల్ కమిటీ చైర్మన్ కరణం రాజేష్, ఉప చైర్మన్ స్వర్ణలత ఎన్నిక అయినారు. ఎస్ఎంసి కమిటీల చేత స్కూలు ప్రధానోపాధ్యాయులు ప్రమాణస్వీకారం చేయించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు కారం చేటి శివరామ ప్రసాద్




శర్మ నూతన కమిటీలను అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు పట్టాలిస్తే వైసీపీ ఓర్వలేకపోతోంది-మంత్రి నారాయణ

**గొడ్డలి పార్టీ మిగిల్చిన రూ.10 లక్షల కోట్ల అప్పు తీరుస్తూనే సంక్షేమం**

**ఇళ్ల పట్టాలపై అర్థంపర్థం లేని ఆరోపణలు.**

**దొంగపట్టాలు ఇచ్చే పార్టీ మాది కాదు**

**నెల్లూరు, అక్టోబర్ 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఘాటుగా స్పందించారు. నెల్లూరు పర్యటనలో మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ గొడ్డలి పార్టీ మిగిల్చి వెళ్లిన రూ.10 లక్షల కోట్ల అప్పును తీరుస్తూనే మరోవైపు పేదలకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని అన్నారు.వైసీపీ నేతల తీరు పచ్చకామెర్ల వాడికి ఊరంతా పచ్చగా కనిపించిన చందంగా ఉందని విమర్శించారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వైసీపీ మాదిరిగా కేవలం నివాస ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు.దొంగపట్టాలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందే పార్టీ మాది కాదన్నారు.ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు.పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చి పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎదురైన బాలారిష్టాలను అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పేదలకు మేలు జరుగుతుంటే వైసీపీ నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసని నారాయణ వ్యాఖ్యానించారు. తగిన సమయంలో ప్రజలు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అన్నారు.

**మున్సిపల్ ఎన్నికలపై.**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై కూడా మంత్రి స్పందించారు. కోర్టు పరిణామాలు ఎన్నికల ప్రక్రియకు అనుకూలంగా ఉన్నాయని, కోర్టు తీర్పులు, ఆదేశాలను పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చిట్టెంపాడు గ్రామంలో సి సి రోడ్డు కోసం ఎదురుచూపులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది అక్టోబర్ 1**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు గ్రామ చివర వీధి ప్రజలు సి సి రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని వీధి దారి బురదమయంగా మారడంతో వర్షాకాలంలో రాకపోకలు మరింత కష్టతరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో వృద్ధులు, చిన్నారులు, మహిళలు బురద దారిలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.వీధి రహదారి నిర్మించాలని పంచాయతీ అధికారులను పలుమార్లు కోరారు. స్పందించిన అధికారులు ఇప్పటి వరకు రెండు సార్లు సీసీ రోడ్డు నిర్మాణానికి కొలతలు కూడా తీసుకున్నారు. అయితే కొలతలు తీసి రోజులు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదని



వాపోతున్నారు. దీంతో అధికారుల కొలతలు కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టి, బురద దారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని చిట్టెంపాడు చివర వీధి ప్రజలు కోరుతున్నారు.

# రసవత్తర పోరులో కారంపూడి సూపర్ కింగ్స్ ఘన విజయం

# - మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా రమేష్ యాదవ్

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01**

పట్టణంలో గురువారం జరిగిన క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. పట్టణానికి చెందిన రింగ్ రోడ్ రాక్స్ జట్టుకు, కారంపూడికి చెందిన సూపర్ కింగ్స్ జట్టుకు మధ్య జరిగిన మ్యాచ్ లో అభిమానులను ఉత్కంఠకు గురి చేసింది.హోరాహోరీగా సాగిన ఈ రసవత్తర పోరులో కారంపూడికి చెందిన సూపర్ కింగ్స్ జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లుగా సాగిన మ్యాచ్ లో సూపర్ కింగ్స్ ఆటగాళ్లు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన సూపర్ కింగ్స్ జట్టు ఆటగాడు రమేష్ యాదవ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.




# వృద్ధులకు అండగా ప్రభుత్వ పెన్షన్లు

● ప్రతి నెల ఒకటో తేదీన ఠంచన్ గా పెన్షన్ పంపిణీ

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 1;

ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 30వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో62వ బూత్ ఇంచార్జి, పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ షేక్ జానీ భాష స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం



చంద్రబాబు ఆధ్వర్యంలో వృద్ధులకే కాకుండా పలు రకాలైన వారి ఇబ్బందులు తొలగించుటకు పెన్షన్లు ఎంతో గానో ఉపయోగపడుతాయని అన్నారు. ప్రతి నెల ఎవరికోసం ఎదురు చూడకుండా పెన్షన్లు అందుకోవడం సంతోషకరమని పలువురు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, అనారోగ్యానికి గురైనవారు పెన్షన్ అందుకోవడం సంతోషకరమన్నారు. 3 వేల రూపాయల నుంచి 4 వేల రూపాయలకు ఒకేసారి పెంచిన ఘనత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. పేదల కళ్ళలో కాంతి నింపడమే మా ధ్యేయం. అనంతరం మాచర్ల పట్టణం అభివృద్ధి పథంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ముందుకు దూసుకెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జి కే.శివ పార్వతి, జనసేన నాయకులు షేక్ ఫారుక్, మాజీ ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రసూల్, షేక్ జాన్ అహ్మద్, వార్డు అధ్యక్షుడు మణికంఠ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ నిర్ధారణతోనే వార్తలు రాయాలి: ఉప సర్పంచ్ అచ్చా నవీన్.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 1.

– వార్త అంటే కేవలం ఆరోపణ కాదు…ఆధారాలతో కూడిన వాస్తవం.

పినపాక మండలం ,తోగ్గూడెం గ్రామ పంచాయతీ లో మీడియా ముసుగులో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలకు తెరలేపడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తోగ్గూడెం పంచాయతీ ఉప సర్పంచ్ అచ్చా నవీన్ స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తున్నవారు, ఎక్కడ దుర్వినియోగం జరిగిందో ఆధారాలతో సహా నిరూపించాలని అన్నారు. “నిజాలు లేకుండా, లేనిపోనివి సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించడం తీవ్రమైన తప్పుడు సమాచారం. ఆధారాలతో వార్తలు రాస్తేనే విలేకరులకు, ఆ వ్యవస్థకు గౌరవం ఉంటుంది. కేవలం ప్రజల్లో ప్రజాప్రతినిధులను చులకన చేయాలనే భావంతోనే ఈ నిరాధార కథనాలు ప్రచురిస్తున్నారు అని ఉపసర్పంచ్ అచ్చా నవీన్ తీవ్రంగా ఖండించారు.



**- బిఆర్ఎస్ కండువాతో అధికార పార్టీపై కుట్రలు:**

ఒకవైపు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని ఆ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు విలేకరి ముసుగులో అధికార పార్టీని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్ అనుకూల వ్యక్తులకు త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సదరు వ్యక్తులకు సంబంధించిన అన్ని విషయాలు, ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే వాటన్నింటినీ బయటపెడతామని స్పష్టం చేశారు.

– మాధ్యమాలు రాజకీయ వేదికలు కాకూడదు :

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన మీడియా వేదికలను వ్యక్తిగత, రాజకీయ కక్షలకు ఉపయోగించుకోవడం సరికాదని పేర్కొన్నారు. “వార్త అంటే కేవలం ఆరోపణ కాదు.. ఆధారాలతో కూడిన వాస్తవం” అని తేల్చి చెప్పారు. నిధులు లేదా పరిపాలనపై ఏవైనా ఆరోపణలు ఉంటే, తగిన ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ జరిపించాలి తప్ప, మీడియాను బురదజల్లే వేదికగా మార్చడం సమర్థనీయం కాదని హితవు పలికారు. పత్రికా సోదరులు, మిత్రులు ఇలాంటి చెడు సంప్రదాయాలకు దూరంగా ఉండాలని, ప్రజాప్రతినిధుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రచురిస్తున్న నిరాధార ప్రచారాలకు వెంటనే స్వస్తి పలకాలని ఉపసర్పంచ్ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ధర్మారం విద్యార్థిని ఎంపిక

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి అక్టోబర్ 1

కోనరావుపేట మండలం జడ్పీహెచ్ఎస్ ధర్మారం కి చెందిన బాలిక ఆర్ రిషిక సబ్ జూనియర్ అండర్16కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆర్ రిషిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రాజన్న సిరిసిల్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి తెలిపారు

ఎంపిక అయిన అమ్మాయి ఆర్.రిషిక రాజన్న సిరిసిల్ల జిల్లా



వేములవాడ జూనియర్ కాలేజీ లో ఈ నెల 2 నుండి 5 వరకు జరిగే 36వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.మురళీ నాయక్ వ్యాయామ ఉపాధ్యాయురాలు ముడికే రేణుక తెలిపారు



ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఎంపికైన క్రీడాకారిణిని అభినందించారు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలో మరింత మంది క్రీడాకారులు రాణించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

# లోకుర్తి దళితుల ఇళ్ల కూల్చివేత తహసీల్దార్ కార్యాలయం ముట్టడి - పెత్తందార్లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

● ఇళ్లకు రక్షణ కల్పించాలని తహసీల్దార్ కు వినతి

● గ్రామంలో గిర్దవారి శ్రవణ్ కుమార్ విచారణ నిర్వహణ

దామరగిద్ద మండలం లోకూర్తి గ్రామంలో దళితుల ఇండ్లను కూల్చివేసి, ఆ భూమి తమదంటూ దళితులపై దౌర్జన్యానికి దిగిన లోకూర్తి పెత్తందార్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ధర్నా నుద్దేశించి సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న దళితుల గుడిసెలు కూల్చిన పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా బాధిత దళితుల కూల్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామం ఏర్పడ్డనాటినుండి వందల సం రాలుగా ఇళ్లు,గుడిసెలలో



నివాసముంటున్న దళితులను గ్రామ పెత్తందారులు తమకు పట్టా ఉందనే నెపంతో గుడిసెలను కూల్చిన పెత్తందారుల ను చట్టప్రకారం శిక్షించాలన్నారు వారిపేరా ఉన్న పెట్టభూమినుండి వారి పేర్లను తొలగించాలని డిమాండ్ చేసారు.ధర్నా అనంతరం దామరగిద్ద తహసీల్దార్ తిరుపతయ్య కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాల నాయకులు. తహశీల్దార్ మాట్లాడుతూ ఈ రోజే గ్రామానికి గిర్దవారిని పంపించి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. లిలిలోకుర్తి గ్రామాన్ని గిర్దవారి శ్రవణ్ పంచనామ నిర్వహించారు, సాయంత్రం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు గ్రామాన్ని సందర్శించి దళితులతో ,గ్రామ పెద్దలతో మాట్లాడి సమాచారం తీసుకున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,రైతుసంఘం జిల్లాకార్యదర్శి అంజిలయ్య, దళిత బహుజన కార్మిక సంఘం జిల్లా సెక్రటరీ చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మాలల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు, సిపిఐ (ఎమ్ ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి జోషి,వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్,విజయ్ బాబు, రైతుసంఘం మండల కార్యదర్శి నర్సిములు, డివైఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, కెవిపిఎస్ నాయకులు మల్లేష్, సంజీవ్,వెంకటేష్,బాలకిష్టప్పఏఐయుకేఎస్ జిల్లా కోశాధికారి తాయప్ప, లోకుర్తి దళితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడిగా బిల్లా సృజిత్

● పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా.. ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం: సృజిత్

నేటి వారధి ప్రతినిధి అక్టోబర్ 01

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడిగా బిల్లా సృజిత్ నియమితులయ్యారు. టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టారు. పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు గోలి సదాశివ సృజిత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా బిల్లా సృజిత్ మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించినప్పుడే పార్టీకి మరింత బలం చేకూరుతుందని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి నాయకత్వం వహించాల్సిన బాధ్యత యువ నాయకులపై ఉందని పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్సీ వర్గాల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని సృజిత్ స్పష్టం చేశారు. అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం, అభ్యున్నతికి పార్టీ వేదికగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ నరహరి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌తో పాటు పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు బిల్లా సృజిత్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ ధార చిరంజీవి, పాల్వంచ టౌన్ అధ్యక్షుడు గోలి సదాశివ, నకిరేకంటి ఉమా, బొల్లెపోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజీక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01






సామాజీక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దోహదపడుతాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు అర్హులైన వారికి పింఛన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకి కట్టుబడి ఒకటవ తేదీన పింఛన్ నగదు అందజేస్తున్నామని అయన చెప్పారు. అనంతరం స్థానికంగా ఉన్న రోడ్లను పరిశీలించారు. త్వరలో రూ. 80 లక్షలతో నూతన సీసీ రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులుసు శివారెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, అక్కిరెడ్డి, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన నియోజకవర్గ పరిశీలకురాలు అన్నా అనిత

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1





లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మరియు రాయచోటి నియోజకవర్గం పరిశీలకురాలు అన్నా అనిత యాదవ్ కి లక్కిరెడ్డిపల్లె మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు

లక్కిరెడ్డిపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట గురించి, పార్టీ విధి విధానాల గురించి, గ్రామాల్లోని ప్రజా సమస్యల గురించి, నాయకులను, కార్యకర్తలను అడిగి తెలుసుకున్న అన్నా అనిత యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్నీ మనమే గెలుచుకోవాలని తెలియజేశారులి

వెన్నపోటు రాజకీయాలు,గ్రూపు రాజకీయాలు చేయకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి లక్కిరెడ్డిపల్లి మండలంలోని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆయనకు బహుమతిగా ఇవ్వాలని నాయకులకు, కార్యకర్తలకు, సూచించారు

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మధన్ మోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫి నాయక్, రాజంపేట పార్లమెంట్ నెంబర్ రౌతు రమ్య శంకర్ రాయల్ లక్కిరెడ్డి పల్లె తెలుగుదేశం మహిళా మండల అధ్యక్షురాలు పూజ , బాలే రెడ్డయ్య చింతకుంటపల్లి నాగరాజు, చింతకుంటపల్లి బాబు, రిజ్వాన్, మహమ్మద్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారులి

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1





లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల మర్రిచెట్టు రవీంద్ర నగర్ కు చెందిన కిలారి గిరిబాబు ఆహ్వానం మేరకు… వారి కుమారుల కేశఖండన కార్యక్రమంలో పాల్గొని, ఆశీర్వదించిన లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు ఉమాపతి రెడ్డి మాజీ జెడ్పిటిసి అంబాబత్తిన రెడ్డయ్య, గంగమ్మ దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు లక్కిడిపల్లె మహిళా అధ్యక్షురాలు పూజ మండల రామాంజనేయులు, కావాలి ఆంజనేయులు, బలే రెడ్డెయ్య, మహమ్మద్ కుర్ర సునీల్ డీటీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి

## బాధిత కుటుంబాలకు అండగా నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

మొగల్తూరు అక్టోబర్ 01 జనసముద్రం ప్రతినిధి





బుధవారం రాత్రి పేరుపాలెం నుండి మొల్లపర్రు వెళ్లే మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ గురువారం పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం, అదే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను ఆయన పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా ఆరా తీశారు. ఆసుపత్రిలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు గురించి ఆరాతీశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: పండు బాబు**

**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 1:**

ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు - కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు దావు నాగరాజు ఆధ్వర్యంలో సామాజిక వ్యక్తిగత భద్రత ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు కాసాని బాల యేసు కులమట్ల రాము బొమ్మన బోయిన వెంకటరత్నం &,సచివాలయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది మరియు అంగన్వాడి ఇజియస్ ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ





**జన సముద్రం న్యూస్ ప్రతినిధి,అక్టోబర్ 1 : పండు బాబు**

**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం**

కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ - ఐ.టి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ ఛైర్మన్, శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో " పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు " ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు),కో- కన్వీనర్, కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్. పెనుమత్స త్రినాధ్ రాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.రాధకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి,, క్లస్టర్ -5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము ఛైర్మన్ లక్కింశెట్టి రామమోహనరావు,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి డైరెక్టర్ యమ్.డి ఉస్మాన్, యూనిట్ కన్వీనర్ యమ్.డి జానీ,దైతగుంజ రామస్వామి,సయ్యద్ భాషీద్,ఏగిరెడ్డి సురేష్,యమ్.డి జహీర్, సచివాలయ సిబ్బంది మాధురి,డ్వాక్రా సిబ్బంది భారతి తదితరులు పాల్గొన్నారు.

## 4,5 వార్డు లలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 1:**

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. మాచర్ల పట్టణంలోని 4,5 వ వార్డు లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటిపర్తి అవినాష్ రెడ్డి, కొమెర శివ మరియు కార్యకర్తలతో కలిసి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.

## అంజనేయులు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన యాగంటి



**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 1:**

మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని శ్యామరాజుపురం గ్రామానికి చెందిన ప్రముఖులు, పెద్దలు కీవశేవ మెట్టెల ఆంజనేయులు పెద్ద కర్మ కార్యక్రమం గ్రామంలోని ఆయన నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు హాజరై ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాగంటి తోపాటు పలువురు టీడీపీ కార్యకర్తలు, ఆంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 1:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం కారంపూడి లోని తోట బజారులో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ పలిశెట్టి శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ బొమ్మిన శేషగిరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన పింఛను సొమ్మును వారు స్వయంగా అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు మరియు దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నెల ప్రారంభమైన మొదటి రోజే లబ్ధిదారుల చేతికి పింఛన్ సొమ్ము అందడం అభినందనీయమన్నారు.

టౌన్ ప్రెసిడెంట్ బొమ్మిని శేషగిరి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## ప్రతి ఇంటికీ ఎన్టీఆర్ భరోసా.. 15వ వార్డులో యాగంటి మల్లికార్జునరావు పింఛన్ పంపిణీ

**జన సముద్రం న్యూస్ ,అక్టోబర్ 01**

**పల్నాడు జిల్లా ప్రతినిధి ,**

మాచర్ల పట్టణం 15వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరై, వృద్ధుల ఇళ్లకే వెళ్లి పింఛన్ అందించారు.

కార్యక్రమ విశేషాలు

మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు 15వ వార్డులోని అవ్వాతాతలకు స్వయంగా పింఛన్ అందజేశారు.



పింఛన్ గ్రహీతలు ఆనందంతో చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యాగంటికి దీవెనలు ఇచ్చారు.

వార్డు ప్రజల సమస్యలు ఆలకించిన యాగంటి, ఏ అవసరం ఉన్నా నేరుగా తనకు చెప్పాలని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో 15వ వార్డు కూటమి నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు, స్థానికులు పాల్గొన్నారు.

యాగంటి వ్యాఖ్యలు

"గత వైసీపీ ప్రభుత్వంలో రూ.1000 కూడా సరిగ్గా ఇవ్వకుండా అవ్వాతాతలను అవమానించారు. కానీ మన చంద్రబాబు, మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కరికి రూ.4000 పింఛన్‌ను గౌరవంగా ఇంటి వద్దకే తీసుకొచ్చి అందిస్తున్నాం. ఇది పింఛన్ కాదుడ పెద్దలపై మనకున్న గౌరవం!" అని యాగంటి అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలి

**- ప్రభుత్వ స్కూల్ ముద్దు.. ప్రైవేట్ స్కూల్ వద్దు.**

**- మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు**

**జనసముద్రం న్యూస్ ,,అక్టోబర్ 01**

**,పల్నాడు జిల్లా ప్రతినిధి**





Certificate of Appreciation

Dear Y Mallikharjuna rao garu,

The School Education Department, Government of Andhra Pradesh, places on record its deep appreciation for your contribution of ₹ 13500 /- towards the Provision of Water tank Components for MPPS V.B.PURAM, MACHARLA School ,MACHERLA Mandal, Palnadu District

This generous support for the development of Government School/College infrastructure will significantly contribute to create a better learning environment and shaping a brighter future for our students.

Nara Lokesh
Minister of HRD, IT, E&C, and RTG
Government of Andhra Pradesh

మాచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు మౌలిక వసతుల కల్పనకు తల్లిదండ్రులు కూడా తమ వంతు సహకారం అందించాలని మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు కోరారు. మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం యాగంటి మల్లిఖార్జునరావు ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకును ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంతకంతో ప్రభుత్వం తరఫున అందజేసిన ప్రశంసాపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవరెడ్డి, ఉపాధ్యాయుడు ఏడుకొండలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి యాగంటికి అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ సమాజంలో పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో పలు సంస్కరణలు చేపట్టిందని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల బ్యాగులు, యూనిఫాం, షూలు, సాక్సులతో పాటు మధ్యాహ్న భోజనంవంటిసౌకర్యాలుకల్పిస్తున్నట్లువివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేపడుతున్న సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని యాగంటి తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధులను తొలగించి, వారిని విద్యాబోధనకే పరిమితం చేయడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు, అమలు చేస్తున్న విద్యా విధానాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతోందని చెప్పారు. గతంతో పోలిస్తే సుమారు 1.10 లక్షల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు పేర్కొన్నారు.

పాఠశాలల్లో చిన్నచిన్న మౌలిక వసతుల కల్పనకు ప్రతిసారీ ప్రభుత్వంపైనే ఆధారపడకుండా తల్లిదండ్రులు కూడా తమ వంతు సహకారం అందించాలని యాగంటి కోరారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల అభివృద్ధిలోభాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందితే భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్, ఉక్కు, సిమెంట్ తదితర రంగాల్లో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని యాగంటి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు.

## కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 9 వ ఫేస్ లో హుడాపార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలి:ఎం ఎల్ ఏ మాదవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 2**

కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 9 వ ఫేస్ లో హుడా ఆధ్వర్యంలో చేపట్టిన పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలని కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు హుడా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను కోరారు.

గురువారం నాడు నానక్ రామ్ గూడలోని చ్ ఎం డి ఏ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రధానంగా కె పి ఎచ్ బి కాలనీ 9 వ ఫేస్ లో హౌసింగ్ బోర్డు కు చెందిన సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని పార్క్ నిర్మాణం కోసం



అప్పటి మంత్రి కేటిఆర్ సహకారంతో కేటాయింపజేయడం జరిగిందని తెలిపారు. హుడా ఆధ్వర్యంలో పార్క్ నిర్మాణం కోసం పనులను చేపట్టినప్పటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా పనులను మాత్రం పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదో ఫేస్ వద్ద పార్క్ పనులను త్వరగా పూర్తి చేస్తే చుట్టుపక్కల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కొంతమేరకు పనులను పూర్తి చేశారని మిగతా పనులకు కూడా త్వరగా అయ్యేలా చూడాలని సూచించారు. స్పందించిన హుడా కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పార్క్ పనులను పూర్తి చేయిస్తామని తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు

### గాంధీ జయంతి సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి, మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ

**జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 01**

**పల్నాడు జిల్లా ప్రతినిధి ,**

మాచర్ల: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2వ తేదీ నుంచి గ్రామాలు, పట్టణాల్లో మద్యపానం, గుట్కా, పాన్ పరాగ్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహనకల్పించేందుకుసదస్సులునిర్వహించనున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, పల్నాడు దిశా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. 2026లో గాంధీ జయంతి అక్టోబర్ 2న శుక్రవారం జరగనుంది.

మాచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మద్యపానం, గుట్కా, మాదకద్రవ్యాల వినియోగంవల్లప్రజలుఅనారోగ్యాలకుగురవుతున్నారని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మత్తు పదార్థాల కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరిగి అనేకమంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యువకుల మరణాలతో ఎంతోమంది మహిళలు భర్తలనుకోల్పోయివితంతువులుగా మారుతున్నారని, కుటుంబ పోషణ భారంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనాథలుగా





మారి చదువును మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. కొందరు చెడు వ్యసనాలకు బానిసలై సంఘవిద్రోహ శక్తులుగా మారడం దేశాభివృద్ధికి ఆటంకంగా మారుతోందని చెప్పారు.

దేశంలో యువత సంఖ్య ఎక్కువగా ఉందని చెప్పడం మాత్రమే కాకుండా, వారు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారు, ఏ విధమైన పనులు చేస్తున్నారు, వారి భవిష్యత్తు ఎలా ఉండాలనే అంశాలపై రాజకీయ నాయకులు,మేధావులు,విద్యావంతులు,ప్రజాప్రతినిధులలుదృష్టి సారించాలని మెట్టు గోవిందరెడ్డి కోరారు. యువతను మత్తు పదార్థాల బారినుంచి కాపాడేందుకు సమాజంలోని ప్రతిఒక్కరూ బాధ్యతతీసుకోవాలని పిలుపునిచ్చారు.

రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మద్యపానం, గుట్కా,పాన్ పరాగ్, మాదకద్రవ్యాలు, ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ, నిషేధ చర్యలను తమ ఎన్నికల మేనిఫెస్టోల్లో చేర్చి అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వాలని ఆయన కోరారు. కుల, మత, భాష, వర్గ, రాజకీయ భేదాలు లేకుండా ప్రజలందరూ శాంతియుతంగా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలంటే క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మవిశ్వాసం, వజ్రసంకల్పం కలిగిన యువతను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మద్యపానం, మాదకద్రవ్యాలు, గుట్కా, పాన్ పరాగ్, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఇదే సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, నిరుపేద విద్యార్థులు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలో నిలిపివేసిన పిల్లలను గుర్తించి, వారి విద్య పూర్తయ్యే వరకు సహాయం అందించే బాధ్యతను స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ తీసుకుంటుందనిమెట్టు గోవిందరెడ్డి ప్రకటించారు.

మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు అవసరమైన న్యాయ సలహాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సంక్షేమం, సమాజ అభివృద్ధి, దేశ సేవ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జై భారత్.. లవ్ ఇండియా.. సర్వ్ ఇండియా..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,అక్టోబర్ ,02,2026

# ఎస్సీ, ఎస్టీ పిల్లలకు న్యాయం కావాలి

## మూసివేసిన 3 గురుకుల పాఠశాలలను తక్షణమే పునః ప్రారంభించాలి : శరత్ బాబు



శికాపల్లి శరత్ బాబు,
అమరావతి పార్టీ ఏపీ ఉపాధ్యక్షులు.

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 1;**
గురుకులపాఠశాలలో32సంవత్సరాలుఉపాధ్యాయుని గా పనిచేసిన అనుభవం ఉన్న అమరావతి పార్టీ ఏపీ ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు న్యాయం కావాలి, మూసివేసిన 3 గురుకుల పాఠశాలలైన విశాఖపట్నం జిల్లాలోని మేఘాద్రిగడ్డ, గుంటూరు జిల్లాలోని తాటికొండ, నెల్లూరు జిల్లాలోని కోట పాఠశాలలను తక్షణమే పునః ప్రారంభించాలని, అందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే పునః ప్రారంభించి, ఎస్సీ, ఎస్టీ పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించి, న్యాయం చేయాలని శరత్ బాబు ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 300 మంది బాలురకు, 300 మంది బాలికలకు ప్రత్యేక పాఠశాల & హాస్టల్ వసతి కల్పించాలని ఆయన కోరారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో పేద కుటుంబాలకు ఆసరా : కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 1;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పేదకుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ అన్నారు.
కారంపూడి మండలంలోని గ్రామ పంచాయతీల్లో సచివాలయ ఉద్యోగులు బుధవారం ఇంటింటికీ తిరిగి అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి లోని ఎన్టీఆర్ బీసీ కాలనీలో పింఛన్ల పంపిణీలో బాలకృష్ణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా 4000/- పింఛన్ లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

# 25వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం:పాల్గొన్న కొమెర దుర్గారావు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 1;**
మాచర్ల టౌన్ లోని 25వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు... మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు (క్లస్టర్-3 ఇంచార్జ్), శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, 25వ వార్డ్ టిడిపి అధ్యక్షులు బత్తుల దుర్గారావు, 61వ బూత్ ఇంచార్జి కొమెర శ్రీను, బత్తుల వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి), వార్డు అధ్యక్షులు దేరంగుల పెద్ద దాసరయ్య, ఓర్స్ నీలం రాజు, చల్లా వెంకటేశ్వర్లు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సచివాలయం సిబ్బంది తో కలిసి అందజేశారు.

# రగ్బీ పోటీల్లో అర్ధవీడు గురుకుల విద్యార్థుల ప్రతిభ

## రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక







**అర్ధవీడు అక్టోబరు 1 (జన సముద్రం న్యూస్)**
ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) రగ్బీ పోటీల్లో అర్ధవీడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సెప్టెంబరు 30న జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులురాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో ఆర్. నాగబాబు, వై. ప్రవీణ్, అండర్17 విభాగంలో పి. వరుణ్ తేజ్, అండర్19 విభాగంలో వి. దిలీప్ రాజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి, పీఈటీలు ఆర్. రమణయ్య, కె. వెంకటేశ్వర్లుతో పాటు ఉపాధ్యాయులుఎంపికైనవిద్యార్థులనుఅభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఘనంగామోదీ జన్మదిన వేడుకలు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 1 :**
ప్రధానమంత్రినరేంద్రమోదీజన్మదినాన్నిపురస్కరించుకుని ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగావేడుకలు నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు రుద్రరాజు భానుప్రకాష్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా భానుప్రకాష్‌రాజు అంగన్వాడి టీచర్లను తల్లులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రీ స్కూల్ చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆరవ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కత్తి జగదీష్, ఉపాధ్యక్షులు అన్వేష్, నిత్య యాదవ్, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, బాబమ్మ, ఆశా కార్యకర్త నాగమణి, మహిళలు వెంకట సుబ్బమ్మ, నాగలక్ష్మమ్మ, విజయమ్మ, రేణుక, ఈశ్వరమ్మ, రుషిత, మౌలాన్‌బి, అనూష, మెబాఫీర్, శివాని, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ బాల గణపతి దేవస్థానంలో... శుక్రవారం అఖండ మహా అన్న సమారాధన



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.01.**
15 వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాట్లు...
శాంతి నిమిత్తం నిర్వహిస్తున్న అఖండ మహా అన్న సమారాధన...భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు
గుడివాడ శ్రీరాంపురం వంతెన వద్ద వేంచేసి ఉన్న శ్రీ బాల గణపతి దేవస్థానంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి.
నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శాంతి నిమిత్తం అక్టోబర్ 2న అఖండ మహా అన్న సమారాధన నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ సందర్భంగా బాల గణపతి దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నా మల్లేశ్వరరావు, తిప్పా కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ..
అక్టోబర్ 2న నిర్వహించే అఖండ మహా అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.
స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి శ్రీ బాల గణపతి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.
అన్న సమారాధనకు 15 వేల మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ వేద పండితుడు స్వర్ణ శివరామకృష్ణ తెలిపారు.
శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ మహా అన్న సమారాధనలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు.
ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల వైద్యానికి కూటమి ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే మద్దిపాటి

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ రూ. 1.70 కోట్లు అందజేత

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 1 చిట్యాల**
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.
గురువారం గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా 35వ విడతలో నియోజకవర్గానికి చెందిన 361 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 1 కోటి 70 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వెంకటరాజు స్వయంగా అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భరించలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

ఈ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తోందని తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 2,200 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 17 కోట్ల మేర సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన వెల్లడించారు. పేదలకు మెరుగైన వైద్య సహాయం అందిస్తూ నిరంతరం అండగా నిలుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, గోపాలపురం నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. "పేదల సంక్షేమమే మా లక్ష్యం.. ప్రజలందరికీ ఎప్పుడూ అండగాఉంటాం" అని నాయకులు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ అక్టోబరు 1 :**
ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండల స్థాయి క్రీడా ఎంపికలు గురువారం కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. అండర్-14, అండర్-17 బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగా తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. కబడ్డీ అండర్-17 బాలుర విభాగంలో రాచపల్లి జడ్పీహెచ్ఎస్ విజేతగా, మాధవరం జడ్పీహెచ్ఎస్ రన్నరప్‌గా నిలిచాయి. బాలికల విభాగంలో చింతరాజుపల్లి జడ్పీహెచ్ఎస్ విజేతగా, రాచపల్లి జడ్పీహెచ్ఎస్ రన్నరప్‌గా నిలిచింది. అండర్-14 బాలురలో మాధవరం విజేతగా, చింతరాజుపల్లి రన్నరప్‌గా, బాలికలలో చింతరాజుపల్లి విజేతగా, మాధవరం రన్నరప్‌గా నిలిచాయి. వాలీబాల్ అండర్-17 బాలురలో రాచపల్లి జడ్పీహెచ్ఎస్ విజేతగా, ఒంటిమిట్ట జడ్పీహెచ్ఎస్ రన్నరప్‌గా నిలిచింది. అండర్-14 బాలురలో రాచపల్లి విజేతగా, ఒంటిమిట్ట రన్నరప్‌గా నిలిచాయి. బ్యాడ్మింటన్ అండర్-17 బాలుర, బాలికల విభాగాల్లో మాధవరం





జడ్పీహెచ్ఎస్ విజేతగా నిలవగా, చింతరాజుపల్లి రన్నరప్‌గా నిలిచింది. అండర్-14 బాలుర, బాలికల విభాగాల్లో చింతరాజుపల్లి విజేతగా, మాధవరం రన్నరప్‌గా నిలిచాయి. చెస్ అండర్-17 బాలురలో మాధవరం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కె. కార్తీక్ మొదటి స్థానం, చింతరాజుపల్లికి చెందిన డి.పి. ప్రవీణ్ రెండో స్థానం సాధించారు. బాలికల్లో మాధవరం పాఠశాలకు చెందిన జి. కావేరి మొదటి స్థానం, చింతరాజుపల్లికి చెందిన ఎ. యోగిత రెండో స్థానం పొందారు. అండర్-14 బాలురలో జి. లోహిత్ (మంటపం పల్లి ), ఎ. హరిచంద్రప్రసాద్ (మాధవరం), బాలికల్లో సి. నందిని (మాధవరం), ఎస్. ప్రణీత (చింతరాజుపల్లి) వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. యోగా అండర్-17 బాలురలో ఎ.మాధవ(మాధవరం),ఆర్.వినోద్(చింతరాజుపల్లి), బాలికల్లో బి. హరిణి (మాధవరం), జి. వైష్ణవి (మంటపంపల్లి ) ప్రతిభ కనబరిచారు. అండర్-14 బాలురలో జి. యశ్వంత్ (మంటపం పల్లి ), లిఖిత్ (చింతరాజుపల్లి), బాలికల్లో ఎస్. హేమశ్రీ (మాధవరం), ఎన్. చందుషా (రాచపల్లి) తొలి రెండు స్థానాలు సాధించారు.
క్రీడల్లో ప్రతిభ కనబరిచినవిద్యార్థులను అధికారులు అభినందించారు. మండల క్రీడా సమన్వయకర్త వెంకటసుబ్బయ్య, ఎంఈఓలు వీరశేఖర్, డాక్టర్ వల్లూరుబ్రహ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబేద్కర్ పర్యవేక్షణలో ఎంపికలు నిర్వహించారు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్, 1**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు, మూలపేట పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.
**ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ..**
కూటమి ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



ఇస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల జీవితాల్లో భరోసా, ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి కార్యకర్తలు కిముడు శ్రీరాములు, చలపతి, వరహాలు, దేవి ఉండా నాగేశ్వరావు, అనిశెట్టి చిరంజీవి దేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 60 వేలు విలువ చేసే కంప్యూటర్ బహుకరణ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 1;**
మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ఓబులేశునిపల్లె గ్రామంలో గల కోటా సైదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కోట సైదయ్య జ్ఞాపకార్థం ఇండో ఫీల్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో శ్రీ శ్రీనివాస కెమికల్స్ మాచర్ల వారు మన పాఠశాలకు 60 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ ను పాఠశాలకు బహూకరించారు
ఈ కార్యక్రమంలో కోట హనుమంతరావు మరియు ఉన్నం రామచంద్రయ్య కంప్యూటర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.శ్రీనివాసరావు కి



అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయునులు పాల్గొన్నారు. పాఠశాలకు దాతృత్వం అందించడం అనేది సమాజాభివృద్ధికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో సహాయపడుతుందని ఓబులేసునిపల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉన్నం మహేష్ కుమార్ తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 క్రికెట్‌కు చిట్వేలు విద్యార్థినులు ఎంపిక..!!





**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 1 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేల మండలం లో ఎస్‌జీఎఫ్ అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు చిట్వేలు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పసుపుల కుసుమిత, నయనాల గ్రీష్మిత సాయి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ గురువారం కోడూరులోని సాయి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 క్రికెట్ ఎంపికల్లో ఉమ్మడి కడప జిల్లా జట్టుకు వీరు ఎంపిక కావడం జరిగిందన్నారు.

విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, సీనియర్ ఉపాధ్యాయులు సోఫియా, ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ అభినందనలు తెలిపారు. విద్యార్థినులకు శిక్షణ అందించిన పీడీ రమాదేవిని వారు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడీ తిరుపతి జిల్లా మహాసభలను! అక్టోబర్ 10,11తేదీల్లో జయప్రదం చేయాలి! సిఐటియు పిలుపు!!

**- చిన్నవరం పాడులో సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల!**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 1 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా, ఓబులవారిపల్లి మండలం,చిన్నవరం పాడు గ్రామ పంచాయతీలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న అంగన్వాడీ తిరుపతి జిల్లా మహాసభలను, అక్టోబర్, 10, 11 తేదీల్లో సూళ్లూరుపేట లో జరిగే వాటిని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు, సిహెచ్.చంద్రశేఖర్ , కోడూరు ప్రాజెక్టు, అధ్యక్షురాలు, ఎన్ రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, ఆధ్వర్యంలో బుధవారం చిన్నవరం పాడులో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా మహాసభల్లో చర్చించి,భవిష్యత్కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీలకు మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పని భారాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. గత ప్రభుత్వంలో, 42 రోజులు, చారిత్రాత్మక సమ్మె జరిగిందని గుర్తు చేశారు. వేతనాలు పెంచుతామని, ఈ ఉద్యమానికి గతంలో ప్రతిపక్షంలో ముఖ్యమంత్రి, చంద్రబాబు మద్దతు ఇచ్చారని, గుర్తు చేశారు. రెండున్నర సంవత్సరం అయినా, ఒక్క రూపాయి పెంచలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రెండుసార్లు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించి, ఒక్క రూపాయి పెంచకుండా, మోసం చేశారన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపు కోసం, కాళీ సూపర్వైజర్ పోస్టులు భర్తీ కోసం, యాప్ల పని భారం తగ్గింపు కోసం, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం, ఉద్యోగ భద్రత కోసం, భవిష్యత్తు కర్తవ్యాల కోసం జరుగుతున్న అంగన్వాడీ జిల్లా మహాసభలకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, యూనియన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బారావు అమ్మ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కందారపు మురళి, ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు, స్వర్ణలత, వాణి, శంకరమ్మ, వరలక్ష్మి, అంజనమ్మ, సునీత, నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి సంక్షేమ పాలనకు నిదర్శనం.. చాణక్య సర్వేలో గోపాలపురానికి రెండో ర్యాంక్

**జనసముద్రం న్యూస్ / ఏలూరు జిల్లా / అక్టోబర్ 1/ద్వారకాతిరుమల**

ప్రముఖ రాజకీయ విశ్లేషణ సంస్థ 'చాణక్య స్ట్రాటజీస్' నిర్వహించిన ఎమ్మెల్యేల పనితీరు మరియు నియోజకవర్గాల ర్యాంకింగ్స్ సర్వేలో గోపాలపురం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించింది. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో దూసుకెళ్లడంతో పాటు, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విశేష కృషికి ఈ గుర్తింపు లభించినట్లు సర్వే నిర్వాహకులు తెలిపారు.

గోపాలపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలవడంపై కూటమి నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందనలు తెలిపారు.



గోపాలపురం
ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

## ఘనంగా జరిగిన ప్రపంచ వృద్ధుల దినోత్సవం





**జన సముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 1;**

మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద సేవాశ్రమం నందు ప్రపంచ వృద్ధుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించినట్లు మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, పల్నాడు జిల్లా దిశా కమిటీ సభ్యులు మరియు శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. జిల్లా జడ్జి ఆదేశాల మేరకు ,మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ప్రశాంత్ ఆదేశాల మేరకు ప్రపంచ వృద్ధుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించినట్లు మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. వృద్ధులు ఈరోజు గవర్నమెంట్ వారి సహకారంతో పెంక్షన్స్ పొందుతూ సంతోషంగా జీవిస్తున్నారని కానీ కొన్ని రకాల సమస్యలతో అనగా ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు ,సపోర్టుగా ఉండేవారు లేక మరియు ప్రేమతో, ఆప్యాయతతో పలకరించేవారు లేక ఇబ్బంది పడుతున్నారని ఆ ఇబ్బందులను మీరు అధిగమించాలంటే ఆధ్యాత్మిక భావాలతో, మంచి, మంచి పుస్తకాలు చదువుకుంటూ, ధ్యానం చేస్తూ ఈర్ష్య , అసూయ లు లేకుండా జీవనం సాగించాలని గోవింద రెడ్డి కోరారు. మీ పిల్లలు మిమ్మల్ని పట్టించుకున్న, పట్టించుకోకపోయినా సరే అందరిని అక్కాచెల్లెలు లాగా, అన్నదమ్ములు లాగా భావించి సోదర భావంతో, ఒక కుటుంబ సభ్యులు లాగా మెలగాలని కోరారు. అప్పుడే మీ జీవితానికి ఒక సార్ధకత ,భగవంతుని ఆశీస్సులు ఉంటాయని మెట్టు గోవిందరెడ్డి తెలియజేశారు. కార్యక్రమం అనంతరం అందరికీ ఫ్రూట్స్, బిస్కెట్లు పంచిపెట్టారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు







**- ప్రతినెల 2.19 లక్షల మందికి రూ 98 కోట్ల పింఛన్లు**
**- భీమవరంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి**

**భీమవరం అక్టోబర్ 01 జనసముద్రం ప్రతినిధి**

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

భీమవరం 8వ వార్డు కంకరదొడ్డి చినరంగనిపాలెం వద్ద గురువారం లబ్ధిదారులకు మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కలెక్టర్ చదలవాడ నాగరాణి పింఛన్లు అందించారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీతోపాటు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ పథకం, రేషన్ పంపిణీ, పారిశుద్ధ్యం, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుఅవుతున్నాయాలేదాఅడిగి తెలుసుకున్నారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో 2.19 లక్షల మందికి రూ 98 కోట్ల మేర పింఛన్లు ప్రతినెల అందిస్తున్నామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న 45 వేల పింఛన్లకు సంబంధించి పరిశీలన పూర్తయి ప్రభుత్వానికి పంపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే అర్హులైన వారికి పింఛన్లు అందించే చర్యలు చేపడతామన్నారు. ప్రతి నెల మొదటి తేదీలో ప్రజలతో మమేకమయ్యే రోజుగా వినియోగించుకోవాలన్నారుప్రజలకు ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చివరి స్థాయి వరకు చేరేలా చూడటమే పేదల సేవలో 2.0 ప్రధాన లక్ష్యమన్నారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమం, పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతల తగ్గింపే లక్ష్యంగా పేదల సేవలో 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమంలో భాగంగా భీమవరంలోలబ్ధిదారులకుపింఛన్లుఅందజేశామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ ను రూ 3 వేల నుంచి రూ 4 వేలకు పెంచి ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదల సేవలో 2.0 ద్వారా సంక్షేమ పథకాలను సమన్వయం చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి గరిష్ట ప్రయోజనం అందించడంతోపాటు పీ4 విధానం ద్వారా పేద కుటుంబాలను స్వయం సమృద్ధి వైపు తీసుకెళ్లడం, మహిళల ఆర్థిక బలోపేతం, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా సులభంగా అందించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 45 వేల మందికి అర్హత పరిశీలన అనంతరం త్వరలో పింఛన్లు అందించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రతినెల మొదటి తేదీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఒక పండుగ వాతావరణాన్ని కల్పిస్తోందన్నారు. పింఛన్లను గౌరవప్రదంగా అందిస్తూ లబ్ధిదారుల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా పేదల సేవలో 2.0' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీతోపాటు లబ్ధిదారులకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. టిడిపి భీమవరం ఇన్ ఛార్జ్ తోట సీతారామలక్ష్మి, జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వాటికి పరిష్కారం చూపడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి అర్హుడి వరకు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు నా వంతు నేను ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటాను మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పసుపు లేటి



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 1**

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం లో ఉన్నా అన్నిమండలాలప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తప్పకుండా స్పందిస్తానని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

గిరిజన ప్రాంత ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం తన వంతు బాధ్యతగా నిరంతరం పనిచేస్తానని గిరిజన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు తెలిపారు.

విద్య, వైద్యం విద్యుత్,, రహదారులు ఇలాంటి ప్రాముఖ్యమైన సమస్యలకుపరిష్కారం జరిగే విదంగా నా వంతు నేను కృషి చేస్తాను ముందడుగు వేస్తాను అని పత్రిక ఇంటర్వ్యూ కోరగా ప్రజల పట్ల బాలరాజుకు మదిలో ఉన్నా ఆలోచనలు,, పత్రిక మూలముగా తెలియ జేయటం జరిగింది.

## అంగన్వాడీ ఉత్సవాల్లో పోషకాహారంపై అవగాహన

**అర్ధవీడు, అక్టోబర్ 1 (జన సముద్రం న్యూస్)**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సిబ్బంది సూచించారు. అర్ధవీడు గ్రామంలోని 142, 143, 146, 179, 161 అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పౌష్టికాహారంప్రాధాన్యతపైఅవగాహన కల్పించారు. అంగన్వాడీల్లో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రించడంతో పాటు తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు.

ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు బాలామృతం, పాలు తదితర పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. వీటిని సక్రమంగా తీసుకోవడం వల్ల పిల్లలు వయస్సుకు తగిన బరువు, ఎత్తుతో ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు.









మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య, వర్క్‌బుక్స్ ద్వారా అభ్యాసం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటలతో కూడిన విద్య ద్వారా చిన్నారుల్లో మానసిక, శారీరక, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెంది సమగ్ర వికాసం సాధ్యమవుతుందని వివరించారు.

కార్యక్రమంలో తల్లులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రవాణా రంగ కార్మికులను దోచుకునే ఈ-చలానా- కరెంట్ బిల్లు లింక్ ను రద్దు చేయాలి - ఏఐటియుసి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**అక్టోబర్ 1 జన సముద్రం న్యూస్**

ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. రాధాకృష్ణ గారి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాము.

అందులో భాగంగా ఈ రోజు రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ వద్ద ఉన్నటువంటి ఆటో స్టాండ్ వద్ద ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులను ఉద్దేశించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈసందర్భంగా ఏఐటియుసి రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి "కామ్రేడ్ దాసరి జయచంద్ర మాట్లాడుతూ..." పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలానాలను వసూలు చేయడం కోసం వాటిని కరెంట్ బిల్లుకు లింక్ చేయాలని



ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

రవాణా రంగ కార్మికులైన ఆటో, సుమో, లారీ, ట్రాక్టర్ డ్రైవర్ల జీవితాలతో ఆడుకోవడమే. అప్పులతో వాహనాలు కొని రోడ్డు మీద పడి బతికే పేద డ్రైవర్ కు కరెంట్ కట్ చేస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుంది. చలానా వసూలు పేరుతో కరెంట్ బిల్లు లింక్ చేయడం అన్యాయం, అప్రజాస్వామికం...కార్పొరేట్ కంపెనీల లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు, పేద డ్రైవర్ల 500, 1000 రూపాయల చలానాల కోసం ఇలాంటి కర్కష చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఈ విధానాన్ని నిలుపుదల చేయాలని, రవాణా రంగ కార్మికులను వేధించడం మానుకోవాలని ఏఐటీయూసీ గా డిమాండ్ చేస్తున్నాము.

లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తాము" అని అన్నారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులు సిద్దేశ్వర, నారాయణ, విజయ్ అన్న, హరికృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, సుబ్రహ్మణ్యం,నరసింహులు, దస్తగిరి, మనీ,భాస్కర్, భాష, ఉపేంద్ర, చాంద్ భాషా పాల్గొన్నారు.

# బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, గౌరవం సమాన అవకాశాలకు ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి, ఐఏఎస్

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 1**

అల్లూరి జిల్లా పాడేరు, 2026: జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి, ఐఏఎస్ మార్గదర్శకత్వంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం పాడేరులోని శంకరం హాల్‌లో నిర్వహించారు. విద్యాశాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాలలకు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలు, బాలల సంరక్షణ వ్యవస్థలు మరియు సమస్యలు ఎదురైనప్పుడు అందుబాటులో ఉన్న సహాయ సేవలపై అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.

ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు బాలల హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన వివిధ చట్టాలు, నిబంధనలు మరియు రక్షణ వ్యవస్థల గురించి విద్యార్థులకు వివరించారు. బాలలు తమ హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా బాలల సహాయ వ్యవస్థలను సంప్రదించాలని సూచించారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత: కలెక్టర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి, ఐఏఎస్ మాట్లాడుతూ, “బాలల హక్కుల పరిరక్షణ అనేది ఒక్క శాఖకు సంబంధించిన బాధ్యత కాదు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే బాలలకు సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలుగుతాము” అని అన్నారు.

ప్రతి బాలబాలికకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం, భద్రత, గౌరవం మరియు సమాన అవకాశాలు కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

పాఠశాలల్లో సురక్షితమైన, బాలల అనుకూల వాతావరణం ప్రతి బాలుడు భయం లేకుండా, సురక్షితమైన మరియు బాలల అనుకూల వాతావరణంలో పాఠశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితులు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించడంతో పాటు, పాఠశాలలు మరియు వసతి గృహాల్లో చైల్డ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అమలవుతున్నాయా లేదాక్రమంతప్పకుండాపర్యవేక్షించాలని సూచించారు.

పిల్లలపై శారీరక శిక్షలు, వేధింపులు, వివక్ష వంటి వాటిని పూర్తిగా నివారించాలని, ఏదైనా అబ్యూస్ లేదా హరస్మెంట్ ఘటన వెలుగులోకి వచ్చినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.






బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, అక్రమ రవాణాపై సమన్వయ చర్యలు

చైల్డ్ లాబోర్ చైల్డ్ మ్యారేజ్ చైల్డ్ ట్రాఫికింగ్ , ఎక్స్‌ప్లటేషన్ మరియు అబ్యూస్ వంటి సమస్యలను నివారించేందుకు పోలీస్, స్త్రీ మరియు శిశు సంక్షేమం, విద్య, కార్మిక, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేకంగా గిరిజన మరియు మారుమూల ప్రాంతాల్లో బాలల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మికత్వం, అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే దోపిడీపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

తప్పిపోయిన పిల్లలపై తక్షణ స్పందన

ఏదైనా బాలుడు లేదా బాలిక కనిపించకుండా పోయినప్పుడు దానిని సాధారణ విషయంగా తీసుకోకుండా తక్షణమే స్పందించాలని కలెక్టర్ సూచించారు.

తప్పిపోయిన పిల్లలు, బాలల అక్రమ రవాణా, బాల కార్మికత్వం, లైంగిక దోపిడీ, బలవంతపు పనులు వంటి ప్రమాదాలపై సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్, మహిళా మరియు శిశు సంక్షేమం, విద్య, కార్మిక తదితర శాఖల మధ్య సమాచార మార్పిడి మరియు సమన్వయం మరింత బలోపేతం చేయాలని సూచించారు.

బాలుడిని గుర్తించడం మాత్రమే కాకుండా, అతని/ఆమె భద్రత, కుటుంబంతో పునరేకీకరణ, కౌన్సెలింగ్ మరియు పునరావాసం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

బాలల ఆరోగ్యం మరియు పోషణపై ప్రత్యేక దృష్టి

బాలల రక్షణతో పాటు వారి ఆరోగ్యం మరియు పోషణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పిల్లలకు క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, అవసరమైన టీకాలు, మానసిక ఆరోగ్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్యం, విద్య, సహాయక పరికరాలు, కౌన్సెలింగ్ మరియు ఇతర ప్రత్యేక సేవలు అందించాలని తెలిపారు.

హెల్త్ ఎడ్యుకేషన్ ఉమెన్ & చైల్డ్ వెల్ఫేర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గిరిజన, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

అల్లూరి జిల్లా గిరిజన మరియు మారుమూల ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాగా, బాలల సంరక్షణ సేవలు జిల్లా,, మండల కేంద్రాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామం, ప్రతి గిరిజన ఆవాసం మరియు ప్రతి అవసరమైన బాలుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న పిల్లలను ముందుగానే గుర్తించి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

గిరిజన పెద్దలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కమ్యూనిటీ సంస్థలు బాలల సంరక్షణలో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఫిర్యాదుల పరిష్కారంపై అవగాహన

పిల్లలు లేదా వారి తల్లిదండ్రులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా అధికారులకు తెలియజేసే విధంగా సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

చైల్డ్ ప్రొటెక్షన్ సర్వీసెస్ , చైల్డ్ హెల్ప్లైన్ మరియు ఇతర సహాయ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయనే విషయంపై గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

“సమస్య వచ్చినప్పుడు మౌనంగా ఉండకూడదు; సరైన వ్యక్తిని సంప్రదించి సహాయం పొందాలి” అనే నమ్మకాన్ని ప్రతి బాలుడిలో కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

బాలల సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి

జిల్లా స్థాయిలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (cwc), జూవేనీలే జస్టిస్ బోర్డు (JJB), డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (DCPU), స్పెషల్ జూవేనీలే పోలీస్ యూనిట్ (SJPU), చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (CCIs) తదితర బాలల సంరక్షణ వ్యవస్థలు పరస్పర సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

“చైల్డ్ ప్రొటెక్షన్,, ఈజ్ ,,ది రెస్పాన్సిబిలిటీ అఫ్ ,వన్ డిపార్ట్మెంట్ ,ఆలోన్ అని స్పష్టం చేస్తూ, పోలీస్, మహిళా మరియు శిశు సంక్షేమం, విద్య, కార్మిక, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి నిర్ణయంలో “బెస్ట్ ఇంటరెస్ట్ ,అఫ్ ది చైల్డ్ ” బాలల శ్రేయస్సే అత్యంత ముఖ్యమైనది అనే సూత్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులు

కార్యక్రమం అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలకు జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి(ఐఏఎస్ )చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ, తమలోని నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకుని విద్యతో పాటు వివిధ రంగాల్లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.

బాలల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారికి అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

“ప్రతి బాలుడికి రక్షణ ప్రతి బాలుడికి విద్య ప్రతి బాలుడికి ఆరోగ్యం ప్రతి బాలుడికి సమాన అవకాశం”

ప్రతి బాలుడికి సురక్షితమైన బాల్యం, నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్యం, పౌష్టికాహారం, గౌరవంతో కూడిన జీవితం మరియు సమాన అవకాశాలు లభించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

“ఎవరీ చైల్డ్ మేటర్స్ ఎవరీ చైల్డ్ డిసెర్వేస్ ప్రొటెక్షన్ , డిగ్నిటీ అండ్ ఒప్పోర్త్యూనిటీ

అనే సందేశంతో బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా. టి. సద్దు, జిల్లా బాలల సంరక్షణ అధికారి; శ్రీ కె. రాజశేఖర్, బాలల సంరక్షణ అధికారి; శ్రీమతి టి. ప్రమీల, ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్‌స్టిట్యూషనల్ కేర్); శ్రీ ఎస్. అశోక్ కుమార్, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్; చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, విద్యాశాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ ఓ )
అల్లూరి సీతారామరాజు జిల్లా

# రాయలసీమ రైతన్నకు కొత్త భరోసా.. ఉద్యాన రంగానికి గ్లోబల్ గమ్యం

## ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్’ను విజయవంతం చేయాలని రైతులకు పిలుపు

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్**
**అక్టోబర్,01 ఆంధ్ర ప్రదేశ్**

తిరుపతి జిల్లా అభివృద్ధికి రూ.1,000 కోట్ల నిధులు మంజూరు కాగా, రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.600 కోట్ల నిధులు మంజూరు కావడం నియోజకవర్గంపై ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు తెలిపారు

రైల్వే కోడూరు, రాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో అక్టోబర్ 2న మదనపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు , కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా జరగనున్న ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్’ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైల్వే కోడూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముక్కావారిపల్లె పంచాయతీ లో రైతులతో కలిసి వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముక్కా వరలక్ష్మి ,యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి గారి తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ: రాయలసీమ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సంక్షేమం, ఉద్యాన పంటల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. తిరుపతి జిల్లా అభివృద్ధికి రూ.1,000 కోట్ల నిధులు మంజూరు కాగా, రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.600 కోట్ల నిధులు మంజూరు కావడం నియోజకవర్గంపై ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో ఈ నిధులతో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్’ ద్వారా రాయలసీమ రైతులకు ఆధునిక సాంకేతికత, మెరుగైన మార్కెట్ అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, అంతర్జాతీయ మార్కెట్లకు చేరువయ్యే అవకాశాలు లభించే దిశగా కీలక మార్పులకు బాటలు పడనున్నాయని అన్నారు. ఉద్యాన పంటల సాగుతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశాలను ఈ ప్రాజెక్టు మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

అక్టోబర్ 2న మదనపల్లి లో జరగనున్న శంకుస్థాపన కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు ముక్క వారి పల్లె మాజీ సర్పంచ్ ఎర్రబాపు.రవిశంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, జగదేశ్వర్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సంజీవపురం నాయకులు మల్లికార్జున్ రెడ్డి, ఓబులవారిపల్లె మండలం సీనియర్ నాయకులు వాసుదేవ రెడ్డి కాకర్ల వారి పల్లె సీనియర్ నాయకులు శివయ్య నాయుడు, పాపిరెడ్డి పల్లె బీసీ నాయకులు అడ్వకేట్ అలసాని శ్రీనివాసులు యాదవ్ యువ నాయకులు పిండిబోయిన దిలీప్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కమతం నాగరాజు, పెద్ద ఓరం పాడు నాయకులు మన్నూరు శంకర్ రెడ్డి, పాటూరు రవి చంద్రారెడ్డి, బీ కమ్మ పల్లె సీనియర్ నాయకులు వేమన సుబ్రహ్మణ్యం నాయుడు, మంగంపేట సీనియర్ నాయకులు గల్లా చలపతి మండల ఉపాధ్యక్షులు పయ్యావల కోటేశ్వరరావు శంకర్ రెడ్డి ఫణీంద్ర రమణ వెంకటేష్ అన్నెపు. మహేష్ కోరారు.

# అధికారుల ఆదేశాలు బేఖాతారు



**- కేవలం నోటీసులకే పరిమితమవుతున్న పంచాయతీ అధికారులు**
**- స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్న తీవ్ర అనుమానాలు**

**(రాజుపాలెం )( జన సముద్రం) (నాయక్ )**

పల్నాడుజిల్లారాజుపాలెంమండలం చౌటపాపాయపాలెం గ్రామ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ వెంచర్లు (లేఅవుట్లు) వెలుస్తున్నాయి. అక్రమ వెంచర్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ ( జెసి) సంజనా శ్రీహర్ష పలుమార్లు ప్రెస్ మీట్లు పెట్టి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినప్పటికీ, స్థానిక రియల్టర్లు మాత్రం “మా దారి మాదే... మా పని మాదే“ అన్న చందంగా పనులు కానిచ్చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.

**జేసీ మాటలకూ విలువ లేదా?**

అక్రమ వెంచర్లు వేస్తున్న వారికి పంచాయతీ సెక్రటరీ కేవలం నోటీసులు ఇవ్వడానికే పరిమితం అవుతున్నారనే విమర్శలు బలంగా వినబడుతున్నాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా శ్రీహర్ష ఆదేశాల మేరకు ఎటువంటి పర్మిషన్ లేని అక్రమ వెంచర్లకు నోటీసులు అయితే ఇస్తున్నారు గానీ, క్షేత్రస్థాయిలో వెంచర్లు వేసే వాళ్ళు మాత్రం తమ పనిని ఆపకుండా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. జేసీ అంత కఠినంగా, సీరియస్‌గా హెచ్చరించినప్పటికీ రియల్టర్లు కనీసం భయం లేకుండా పర్మిషన్లు తీసుకోకుండా ముందుకు వెళ్లడం వెనుక ఉన్న బలమేంటోనని అందరిలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు దీని వెనుక ఉన్న మర్మమేమిటో అర్థం కాక స్థానిక ప్రజలు తీవ్ర అయోమయంలో మునిగిపోయారు.

అక్రమ వెంచర్లు వేసే వారికి కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? పనులను అక్కడికక్కడే నిలిపివేసే హక్కు పంచాయతీ అధికారులకు లేదా? అని స్థానికులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

**ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదు:**

ఈ అక్రమ వెంచర్ల వ్యవహారంపై చౌటపాపాయపాలెం పంచాయతీ సెక్రటరీ సౌరమ్మను వివరణ కోరగా గ్రామ పరిధిలో వెంచర్లు వేయడానికి ఎవరికీ, ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. తమ దృష్టికి వచ్చిన అక్రమ వెంచర్ల నిర్వాహకులకు ఇప్పటికే నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. జేసీ సంజనా శ్రీహర్ష ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ పనులు ఆపకపోవడంపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram